# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 09 ఆగస్టు 2023


## రైలు కింద పడి వ్యక్తి మృతి

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు అమృతా నగర్‌కు చెందిన అబ్దుల్లా(22) సోమవారం రాత్రి మదూరు రోడ్డులో కొంత మంది యువకులు దాడి చేయడంతో మనస్తాపం చెంది రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా రేపు ఉదయం రావాలని పోలీసులు తెలపడంతో ఆ విషయాన్ని తల్లి ముంతాజ్ బేగంకు తెలిపాడు. తల్లి నీవు ఇంటికి రా అబ్దుల్లా, ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపింది. అందుకు అబ్దుల్లా నాకు అవమానంగా ఉందని బాధను వ్యక్తం చేస్తూ ఫోన్ పెట్టాడు. అబ్దుల్లా తల్లి రాత్రి 10.30 గంటల సమయంలో మదూరు రోడ్డులో వెతకగా కనిపించలేదు. మళ్లీ రాత్రి 12 గంటలకు ఫోన్ చేసి నాకు అవమానం జరిగిందని తల్లికి తెలిపి ఫోన్ పెట్టడంతో తల్లి గాబరా పడి ఉదయానికి వస్తా డులే అనుకుంది. తెల్లవారుజామున ముంతాజ్ బేగంకు తమ కుమారుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని ఎర్రగుంట్ల పోలీసులు తెలిపారు. దీంతో తల్లి ఎర్రగుంట్లకు రైల్వేస్టేషన్ చేరుకొని బోరున విలపించారు. విషయం తెలుసు కున్న ఎర్రగుంట్ల రైల్వే పోలీసులు దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయంపై రూరల్ పోలీసులను వివరణ కోరగా అబ్దుల్లా స్టేషన్‌కు రాలేదని తెలిపారు. ఏది ఏమైనా యువకులు దాడి చేయడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం దారుణమని సీపీఎం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ అన్నారు.

## బియ్యం గోదామును ఆకస్మిక తనిఖీ

### - తూనికలు శాఖ అసిస్టెంట్ కంట్రోలర్



**లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని పౌరసరఫరాల శాఖ గిడ్డంగిని కొలతలు మరియు తూనికల శాఖ కడప అసిస్టెంట్ కంట్రోలర్ రవీందర్‌రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తూనికల పరికరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో ప్రతి ఒక్క చౌక దుకాణానికి వంద శాతం తూకాలు వేసి బియ్యం సరఫరా చేయాలని గోడౌన్ ఇన్‌ఛార్జికి సూచించారు. డీలర్లు బియ్యం సంచులను కచ్చితంగా తూకం వేసుకొని తీసుకెళ్లాలన్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గోడౌన్ ఇన్‌ఛార్జి మల్లికార్జున బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొబైల్‌కు.. చిన్నారులు బానిసలు..!

### గంటల తరబడి స్క్రీన్ ఎఫెక్ట్ కంటికి ఇబ్బందులు

### పిల్లల్లో తలెత్తుతున్న మానసిక సమస్యలు



**రాయచోటి, ఆగస్టు 8, ప్రభాతవార్త :**

దేశంలో కరోనా సమయంలో పాఠశాలలు మూతపడ్డ నేపథ్యంలో విద్యార్థులకు ఆన్లైన్ తరగతులు పుణ్యమా అంటూ మొబైల్ సావాసం పెరిగింది సాంకేతిక విప్లవం మాటున పుట్టుకొస్తున్న కొత్త కొత్త యాప్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి . గంజాయి డ్రగ్స్ కు బానిసలైన యువత ఏ విధంగా ఉన్మాదులుగా మారుతున్నారు. మొబైల్ ఫోన్స్‌లో ఉండే యాప్ ఆటలకు చిన్నారులు యువత బానిసలు అవుతున్నారు అదే లోకంగా గడుపుతున్నారు. ఫలితంగా మానసిక రుగ్మతలకు లోనవుతున్నారు ఉన్మాదులుగా తయారవుతున్నారు. ఆన్లైన్ తరగతుల పేరుతో విద్యార్థులు సెల్ ఫోన్ల వాడకం పెరిగింది.తరగతులు అయిపోగానే గేమ్స్ ఆడడం చాటింగ్ చేయడం అనవసరమైన వీడియోలు చూడడమే చేస్తున్నారు. చదువు పై ఏకాగ్రత ఉండడం లేదు ప్రస్తుతం పాఠశాలల యధావిధిగా జరుగుతున్న చదువుపై దృష్టి పెట్టడం లేదు ఎప్పుడు ఏదో ఒక యాప్ తో కాలక్షేపం చేస్తున్నారు ముఖ్యంగా యాప్ గేమ్స్ పట్ల పిల్లలు ఆకర్షణ ఆకర్షితులు అవుతున్నారు వీటిల్లో రకరకాల ఆటలు ఉంటున్నాయి ఆ పిల్లలు కాలక్షేపం కోసం సరదాగా ఆటలు మొదలెడుతున్నారు క్రమంగా దీనికి బానిసలు అవుతున్నారు పిల్లల ఉత్సాహముతో ఒక్కో లెవెల్ పెంచుతూ రోజుకు 8 గంటల నుంచి పది గంటల వరకు ఆడుతున్నారు మిగిలిన సమయంలోనూ ఆటపైన ఏకాగ్రత పెడుతున్నారు తల్లిదండ్రులు వద్దని చెబుతున్న వినడం లేదు కొంతమంది అయితే ఆటలో పడి భోజనం పట్ల కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారు కొన్ని యాప్ గేమ్స్ సామూహికంగా ఆడుకుని ఎలుచుబాటు ఉంది ఎవరి ఇంటి వద్ద వారే ఉండి నలుగురైదుగురు కలిసి గేమ్స్ ఆడుకోవచ్చు అందరూ లైవ్‌లో ఉంటూ ఒకరితో ఒకరికి మాట్లాడుకుంటూ పోటాపోటీగా గేమ్స్ ఆడుతున్నారు ఆ గేమ్స్‌కి బానిసలుగా మారి మానసిక స్థితిని కోల్పోతున్నారు తల్లిదండ్రులు గట్టిగా మందలిస్తే ఇంట్లో వస్తువులను పగలగొట్టడం తల్లిదండ్రులపై తిరగబడడం మారి కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటన చోటు చేసుకుంటున్నాయి ఇటీవల కాలంలో సైకియాట్రిస్ట్ లు సైకాలజిస్ట్ ల వద్దకు వచ్చే ప్రతి 10 మందిలో ఎనిమిది కేసులు ఇలాంటివి ఉంటున్నాయి. కొంతమంది పిల్లలు తల్లిదండ్రులు ఫోను చూడొద్దని మందలించిన ఫోన్ అందుబాటులో లేకపోయినా ఇంట్లో వస్తువుల పై ప్రతాపం చూపిస్తున్నారు మొబైల్ ఆటలతో పిల్లలు మానసికంగా అనేక సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు విచ్చలవిడి వాడకం కారణంగా మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి పిల్లలపై పేను ప్రభావాన్ని చూపిస్తుంది పిల్లల్లో జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది నిద్రకు దూరం అవడం వంటివి ప్రధానంగా కనిపిస్తున్నాయని మానసిక వైద్యులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోవడంతో మొండితనం చిరాకు అసహనం కోపాన్ని ప్రదర్శిస్తున్నారు. తగినంత విశ్రాంతి లేకపోవడం వల్ల నాడీ వ్యవస్థ పై ప్రభావం పడుతుంది ఏకాగ్రత కొరవడి చదువు దెబ్బతింటుందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు పిల్లలను నిర్వీర్యం చేసే ఇటువంటి ఆటలపై ప్రభుత్వం నిషేధం విధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



**తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి డాక్టర్ల సూచనలు :**

పిల్లల ఫోన్లు వాడకంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని డాక్టర్లు సూచిస్తున్నారు ఆన్లైన్ క్లాసులో పేరుతో పిల్లలు ఫోన్లు వాడకం పెరిగింది. క్లాస్ అయిపోగానే గేమ్స్ ఆడము చాటింగ్ చేయడమో అనవసరమైన వీడియోలు చూడడమే చేయడమే జరిగి వాటికి బానిసలుగా మారి మానసిక స్థితిని కోల్పోతున్నారు భౌతికంగా వ్యాయామ లేకపోవడంతో ఊబకాయం మధుమేహం కళ్ల జబ్బులు గ్యాస్టిక్ సమస్యలు తలెత్తడం జరుగుతుంది. అదేవిధంగా కోపం పెరగడం విసుకు చెందడం చేరాక పడడం శ్రద్ధ ఉంచకపోవడం చేతిలో ఉన్న వస్తువులు విసిరి వేయడం మానసిక శరత్వాన్ని కోల్పోవడం అంటివి సంభవిస్తున్నాయి. వీటిని నియంత్రించడానికి తల్లిదండ్రులు పిల్లలకు భౌతిక వ్యాయామం ఉండేలా చూడడం మెడిటేషన్ స్నేహపూర్వక వాతావరణం కల్పించి ఫోన్ అతివాడకు మల్ల కలిగే దుష్పరిమాణాలు వివరించడం చేయాలి. అదేవిధంగా యాప్ కంట్రోల్ ను వాడడం ద్వారా పరిమిత సమయం మాత్రమే ఉపయోగించేలా చూడవచ్చు. సమస్య తీవ్రతను బట్టి అందుబాటులో ఉన్న మానసిక వైద్య నిపుణులను సంప్రదించి పరిష్కారం అవసరం ఎంతైనా ఉంది.

## మోడల్ స్కూల్లో కలెక్టర్ పరిశీలన

**పుల్లంపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త**



మోడల్ స్కూల్లో కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇస్తున్న దృశ్యం

పుల్లంపేట మండలం మోడల్‌స్కూల్లోని వసతి గృహం చుట్టుపక్కల ఉన్న పెద్ద పెద్ద గోతులను జిల్లా కలెక్టర్ గిరీషా మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఉదయాన్నే ఓబులవారిపల్లె మండలంలో పర్యటన నిమిత్తం వచ్చిన కలెక్టర్ పుల్లంపేట మండలంలో కూడా ఉంటుందని మధ్యాహ్నం నుంచి ఎదురు చూసిన అధికారులు సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం రద్దు అయ్యిందన్న విషయం తెలిసింది. ఎంపిపి బాబుల్‌రెడ్డి మరికొందరు కలిసి మోడల్ స్కూల్ వద్దకు చేరుకొని అక్కడ ఆయన కారును ఆపారు. మోడల్ స్కూల్లో పెద్ద పెద్ద గోతుల విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వసతిగృహంలోని విద్యార్థులు మోడల్ స్కూల్ ఆవరణంలోకి కలెక్టర్‌కు స్వాగతం పలకడంతో ఆయన వసతిగృహం ఆవరణంలోకి వెళ్లి గోతులను పరిశీలించారు. అనంతరం పెద్ద పెద్ద గోతులను పూడ్చడం జరుగుతుందన్నారు. అక్కడే ఉన్న పలువురు మండల ప్రజా ప్రతినిధులు పలు వినతిపత్రాలను అందజేశారు. టి.కమ్మపల్లెలో స్మశాన వాటికకు ప్రహరీగోడ, అప్పయ్యరాజుపేటలో స్మశానవాటిక రిపేరు, పుల్లంపేట మండల కేంద్రంలో తహశిల్దారు ఆఫీసు వైపున స్మశానం స్థలం ఆక్రమణ కాకుండా ప్రహరీగోడ నిర్మించాలని వైఎస్ఆర్‌సిపి నాయకులు సారథి సెల్‌లో ఉన్న ఛాయా చిత్రాలను చూపించారు. పుల్లంపేట సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి పుల్లంగేటి నుంచి పుల్లంపేట గుండా వెళ్లే పంటకాలువ పూర్తిగా మురికినీటి మయమైందని, 6 నెలల పాటు ఏటినీరు పారే ఈ కాలువ చాలా అధ్వాన్నంగా మారిందని, రిపేరుకు నిధులు మంజూరు చేయించాలని కోరారు. అనంతరం పలువురు వినతిపత్రాలను ఆయనకు అందజేశారు. పరిశీలించి న్యాయం చేస్తామని ఆయన వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బాబుల్‌రెడ్డితో పాటు మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు, సర్పంచ్‌లు శ్రీను, చెంగయ్య, వైఎస్ఆర్‌సిపి నాయకులు సారధి, సిద్దు, ప్రిన్సిపల్ లీలాశ్రీహరి, హాస్టల్ మ్యాట్రిన్ సుమతి, జాయింట్ కలెక్టర్ అహ్మద్‌ఖాన్, ఆర్‌డిఒ రామక్రిష్ణారెడ్డి, ఇంకా పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులను ప్రోత్సహిస్తే సాధారణ వ్యక్తులతో పోటీ పడతారు

### ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి ఆగస్టు 8, ప్రభాతవార్త**



సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు సాధారణ వ్యక్తుల్లా జీవనం సాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ వారికి అన్ని రకాల చేయూత అందిస్తున్నట్లు వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు ఐఈఆర్‌టి జిల్లా కోఆర్డినేటర్ జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలు జిల్లా స్థాయి క్రీడా పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు మంగళవారం జరిగిన బహుమతులు అందజేయు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష తో కలసి ముఖ్యఅతిథిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక అవసరాలు గల క్రీడాకారులులోని విజేతలకు మెడల్స్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాం గులను ప్రోత్సహిస్తే సాధారణ వ్యక్తులతో పోటీ పడతారన్నారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహించి పిల్లల్లో మానసిక ఉల్లాసం నింపి వారికి మనో ధర్యంతో ఉండేలా చూడాలన్నారు. క్రీడలతో పాటు చదువు కూడా ముఖ్యమని సూచించారు. ఇలాంటి పిల్లల కోసం ఏ అవసరం ఉన్నా, ఏ సహా యం కావా లన్నా తాను తోడుగా ఉంటానని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం పురుషోత్తం, కౌన్సిలర్లు ఆసిఫ్ అలీ ఖాన్, ఫయాజ్ అహ్మద్, వ్యాయామ ఉపాధ్యాయులు నూకల నరసరాజు, లలితమ్మ, లక్ష్మి నారాయణ, గోపాల్, ఐఈఆర్‌టి ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## విశ్వస నీయతకు పట్టం కట్టండి

### - ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



**బ్రహ్మంగారిమఠం,ఆగస్టు 8 ప్రభాతవార్త;**

విశ్వస నియ్యతకు పట్టం కట్టండని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. మండలంలోని పలుగురాళ్ళపల్లె సచివాలయ పరిదిలోని భాకరాపేట, బోగ్గుల వారి పల్లె, ఎర్రంపల్లె, గ్రామాలలో మంగ్లవారం గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం అహర్నిషలూ శ్రమిస్తూందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పధకాలను అంద సేస్తూన్నామన్నారు.అదే విదంగా తనయుడు నాగిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ప్రజలనుంచి వచ్చిన స్పందనను పరిశీలించిన రఘురామిరెడ్డి, హర్షాన్ని వ్యక్తం చేసారు.కార్యక్రమంలో జడ్పిటిసి రామగోవిందరెడ్డి,ఎపిపి వీరనారయణరెడ్డి, వైఎస్ఆర్‌సిపి మండల రత్నకుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి కుటుంబంపై ఆరోపణలు చేస్తే ఉపేక్షించం

### తంబళ్లపల్లె వైకాపా నాయకులు హెచ్చరిక

**మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :**



ఉమ్మడి చిత్తూరుజిల్లాలో అందరికి పెద్దదిక్కుగా ఉంటున్న రాష్ట్రమంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై టిడిపి నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదంటూ తంబళ్ళపల్లె నియోజకవర్గంకు చెందిన వైకాపా నాయకులు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పద్మశాలి కార్పోరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, మార్కెట్ యార్డు ఛైర్మెన్ ఉమాపతిరెడ్డి, ఇరిగేషన్‌శాఖ డైరెక్టర్ రవీంద్రారెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డిలు మాట్లాడుతూ ఇటీవల మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన పర్యటనలో టిడిపి నాయకులు, కార్యకర్తలే అత్యుచ్చాహం చూపి పోలీసులపైన, వైకాపా కార్యకర్తలపై దాడులు చేయడం జరిగిందన్నారు. టిడిపి నాయకులే దాడులు చేసి వైకాపా నాయకులపై విమర్శలు చేయడం భావ్యం కాదన్నారు. తంబళ్ళపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిపై భూకబ్జాలకు పాల్పడ్డారంటూ టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి, కాలువ శ్రీనివాసులు, శ్రీనివాసరెడ్డిలు చెప్పడం ఎంతవరకు సమంజసంగా లేదన్నారు. టిడిపి నాయకులే గతంలో అవినీతికి పాల్పడ్డారన్నారు. ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని చంద్రబాబునాయుడు పర్యటనతో భగ్నం వాటిల్లిందన్నారు. చంద్రబాబునాయుడే రెచ్చగొట్టి టిడిపి కార్యకర్తల ద్వారా దాడుల చేయించడం జరిగిందన్నారు. మరోసారి పెద్దిరెడ్డి కుటుంబంపై టిడిపి నాయకులు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. అన్నమయ్య, చిత్తూరు జిల్లాలో జరుగుతున్న అభివృద్దిని చూసి ఓర్వలేకనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు.

## డబ్బులు చెల్లించకపోవడంతో పసుపు లారీలను అడ్డగించిన రైతులు



**దువ్వూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

సుమారు నెల రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వ మార్క్‌ఫెడ్ ద్వారా రైతులు సాగు చేసి పండించిన పసుపు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో మార్క్‌ఫెడ్ ద్వారా పసుపు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా క్వింటాలకు రూ.6850 చొప్పున పసుపును కొనుగోలు చేసేందుకు మైదుకూరులో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. అక్కడ రైతులు పసుపును అమ్ముకున్నారు. మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసిన పసుపును దువ్వూరు సమీపంలోని శ్రీలక్ష్మి శ్రీనివాస గోదాము నందు మార్క్‌ఫెడ్ నిల్వ చేసింది. అయితే ఊహించని రీతిలో మార్క్‌ఫెడ్ రూ.6850 కొనుగోలు చేయగా ప్రస్తుతం క్వింటాళు పసుపు ధర రూ.11వేలకు చేరింది. దీంతో మార్క్‌ఫెడ్ అధికారులు దువ్వూరు సమీపంలో ఉన్న గోదాములో ఆన్‌లైన్ టెండర్లు నిర్వహించారు. హర్యాణాకు చెందిన ఓ వ్యాపారి క్వింటాళు పసుపునకు రూ.10900 వేలంపాటలో కోడ్ చేసి పసుపును దక్కించుకున్నాడు. మార్క్‌ఫెడ్‌కు డబ్బులు చెల్లించిన తరువాత పసుపు తీసుకెళ్లేందుకు లారీలు వచ్చాయి. గోదాములో ఉన్న పసుపును లారీలకు నింపారు. అయితే పసుపును అమ్మిన సుమారు 50 మంది రైతులకు పసుపు డబ్బులు రాలేదు. మార్క్‌ఫెడ్ తమ పసుపు కొని ఇంకా డబుబ్బులు ఇవ్వకపోవడంతో పసుపు లారీలను గోదాము వద్ద అడ్డగించారు. డబ్బు పూర్తిగా చెల్లించిన తరువాతనే నిల్వలు తరలించాలని అంత వరకు అక్కడే ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఫోన్ ద్వారా జిల్లా మార్క్‌ఫెడ్ అధికారిని సంప్రదించగా తమ వద్ద ఉన్న రసీదుల మేరకు ఇచ్చామని ఏమైనా తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా అందరికి చెల్లింపులు జరిగాయన్నారు. అయితే ఈ విషయంపై అధికారులతో చర్చించేందుకు సిద్ధమయ్యారు. అంత వరకు పసుపు లారీలను అక్కడే ఉంచేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. ఏది ఏమైనా పసుపు రైతులకు డబ్బులు చెల్లించాకే తరలించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను అధికారులు నెరవేర్చాల్సి ఉంది

## అర్హత ఉన్న పేదలందరికి సంక్షేమ పథకాలు

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా

**కడప, ఆగస్టు 8 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అన్నారు. సోమవారం స్థానిక 45/1 డివిజన్ కార్పొరేటర్ గుత్తిరెడ్డి అంకమ్మ (జి.శ్రీనివాసులు రెడ్డి) ఆధ్వర్యంలో ఊటుకూరు సచివాలయం-3 పరిధిలోని చెమ్ముమియాపేట ప్రాంతంలోని వైఎస్ రాజశేఖ ర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి పలు వీధులు, ప్రాంతాలలో గడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. తొలుత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ప్రారంభించారు. అలాగే 45/1 డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ శ్రీమతి గుత్తిరెడ్డి అంకమ్మ (జి.శ్రీనివాసులు రెడ్డి) లను గడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ శ్రీమతి గుత్తిరెడ్డి అంకమ్మ (జి.శ్రీనివాసులు రెడ్డి), కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, బాలస్వామిరెడ్డి, నిరంజన్ రెడ్డి, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, హాజరత్ పీరాన్ మున్నా, రహీం, అరీపుల్లా, అహ్మద్, సిహెచ్ సునీల్ కుమార్, నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్

IVలో

## రాజంపేట బార్ అసోసియేషన్ ఎన్నికల ఫలితం సీల్డ్ కవర్లో సమర్పించాలి

IVలో

### హైకోర్టు ఆదేశం

## సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

### - భావితరాల భవిష్యత్తు ఎక్కడ - అమ్మఒడి, మధ్యాహ్న భోజనంతో సరి

### - పిల్లలకు చదువు ఎక్కడని పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహం

**సిద్దవటం, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు విధులకు సక్రమంగా హాజరుకాకపోవడంతో విద్యార్థులకు చదువు లేకుండా పోతోందని విద్యార్థుల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. ఉదయం 9 గంటలకు హాజరు కావాల్సి న ఉపాధ్యాయుడు 10 గంటలకు, 10.30, 11 గంటలకు స్కూలుకు వచ్చినప్పటికీ విద్యార్థులకు చదువు చెప్పకుండా ఇష్టానుసారంగా సెల్ పెట్టుకొని బయట తిరుగుతూ కాలయాపన చేస్తూ ఉంటాడని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్కూలు పిల్లలకు నీటి సౌకర్యం కూడా లేకుండా పోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయంపై స్కూలులో అమ్మఒడి, మధ్యాహ్న భోజనం తప్ప ఎటువంటి విద్యా లేదని పిల్లల తల్లిదండ్రులు మండిపడ్డారు.

గ్రామంలో అన్ని సమస్యల వలయంతో ఇబ్బంది పడుతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. స్కూలుపైన పేరుకు మాత్రం సింటెక్స్ ట్యాంక్ ఉందని దానిలో కనీసం ఒక చుక్క నీరు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాబుద్ధులు నేర్పించాల్సి న ఉపాధ్యాయులు ఈ విధంగా ఉంటే భావితరాలకు భవిష్యత్తు ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారు. అందుకే రోజు రోజుకు ప్రభుత్వ పాఠశ్రాలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువ అవుతూ మూతపడే స్థితికి చేరుకుంటున్నాయన్నారు. విధి నిర్వహ ణలో భాగంగా ఉపాధ్యాయులు అలసత్వం చేస్తున్నారని ఉన్నతాధికారులు విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## తనపై వరద చేసిన ఆరోపణలపై విచారణ చేపట్టాలి

### సబ్ రిజిస్ట్రార్ అధికారులపై దౌర్జన్యం చేసిన వరదపై కేసు నమోదు చేయాలి

### క్షేత్రస్థాయి ఉద్యోగులకు భరోసా కల్పించాలి

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి డిమాండ్

**ప్రొద్దుటూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త :**



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తన పాలనలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి సంక్షేమం జరుగుతున్న నేపథ్యంలో అసూయ దేశంతో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా వరద తీరుకు నిరసనగా ఆయన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం మాజీ ఎమ్మెల్యే వరద సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులపై దౌర్జన్యం చేస్తూ వ్యవహరించిన తీరును ఆయన తీవ్రంగా ఖండించారు కేవలం బొల్లవరంలోని మహర్షి విద్యాసంస్థల ట్రస్ట్ పేరుతో ఉన్న 25 కోట్ల విలువగల ఒక ఎకరా 15 సెంట్లు భూమిని అన్యాక్రాంతం చేసే నేపథ్యంలో బొల్లవరం చెందిన కందుల నరసింహారెడ్డి కేవలం విద్యా విధానాల కోసమే దానమిచ్చారని ఆ భూమిని మరొకరికి రిజిస్టర్ చేసే పరిస్థితి లేదన్న సబ్ రిజిస్ట్రార్ పై దౌర్జన్యానికి దిగడం వరదకే చెల్లిందన్నారు. నిజంగా వరద ఆరోపణల్లో నిజం చేర్చేందుకు తనపై జిల్లా స్థాయి అధికారులు విచారణ జరిపించాలని నిజంగా దూషినైతే తనను శిక్షించాలని లేదా ఆరోపణలు అయితే వరద పై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఆరు నెలల కాలంలో 10341 డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ జరిగిందని అందులో ఏ ఒక్కరైనా తనను సంప్రదించి డబ్బులు ఇచ్చామని చెప్పితే ఏ శిక్ష కైనా సిద్ధమన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక అసూయ తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సుమారు గంటపాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో (మిగతా IIవ పేజీలో)

## చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

**పీలేరు, ఆగస్టు 8 ప్రభాతవార్త:**



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్టు పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఆణగారిన వర్గాల ఆశాజ్యోతి, మాన్యశ్రీ మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీయస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాధ మాదిగల సూచలన మేరకు చలో హైదరాబాదు మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తున్నామని ఎమ్మార్పీయస్, ఎంఎస్పీ అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి కేవన్ రాజు మాదిగ తెలిపారు. మంగళవారం పీలేరులోని తలపల పెద్ద మాదిపల్లె, మేళ్లచెరువు, విద్యానగర్ గ్రామాల్లో జిల్లా ఇన్‌చార్జి కేవన్ రాజుమాదిగ, ఎమ్మార్పీయస్ సీనియర్ నాయకులు పీలేరు ఇన్‌చార్జి గండికోట వెంకటేష్ సంయుక్తంగా పర్యటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మన సామాజిక వర్గం ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా చాలా వెనుకబడి ఉందని దాన్ని అధిగమించాలంటే చదువు ఒక్కటే ఏకైక మార్గం అన్నారు. చదువుతోపాటు మనకు ఎస్సీ వర్గీకరణ చాలా ముఖ్యమని షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ సాధనకై మాన్యశ్రీ మందకష్ణ మాదిగ ఆద్వర్యంలో చలో హైదరాబాదు విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాజుమాదిగ, గండికోట వెంకటేష్, ఎర్రయ్య, హుస్సేనయ , మహేష్, రమణ, పాండు, సిద్దయ్య, బాబు, శ్రీరాములు, మల్లికార్జున, శివ, అన్నవరం, నిర్మల, రెడ్డెమ్మ, మాధవి, మల్లీశ్వరి, లక్ష్మీదేవి, సుశీల, మునెమ్మ

## గిరిజన కుటుంబాలకు పట్టాలు పంపిణీ చేసే వరకు ఆందోళన

**కేవి.పల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త:**



మండలంలోని మఠంపల్లె గ్రామ పంచాయతీలోని కలికిరి వాండ్లపల్లెలో దాదాపు 20 కుటుంబాలు ఇంటి నిర్మాణం కోసం సెంటు భూమి లేక ప్లాస్టిక్ పేపర్లతో తాటిపట్టలతో గుడిసెలు వేసుకుని జీవనాధారం కోసం ఈతాకులతో పరకలు తదితర పట్టలు తయారు చేసుకుని 20 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నారన్నారు. వీరి దగ్గర అధికార పార్టీ నాయకులు నగదు తీసుకుని ఇల్లు ఇప్పిస్తామని చెప్పి గిరిజనులతో పాటు స్థానికేతరలకు కూడా ఇప్పించే విధంగా సర్వే చేయించి హంగామా చేసి ఇల్లు ఇవ్వకపోగా అధికారులు పట్టాలిచ్చే సమయంలో బడా నాయకులకు కూడగట్టి మేముండే చోట వారికి ఇవ్వకూడదని పట్టాలు పంపిణీ చేయకుండా చేసిన పరిస్థితి అక్కడ ఉందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆయన గిరిజనుల గుడిసెల దగ్గరకు వెళ్లి వారితో మాట్లాడారన్నారు. ఇళ్ల స్థలాల కోసం సోమవారం ఉదయం కలెక్టర్ గారిని కలిసి విన్నవించుకోవడం జరిగిందని ఆయన స్పందించి ఆర్డీవో గారిని స్థలం సందర్శించి వివరాలు తెలియజేయండి అని చెప్పడంతో రాత్రికి రాత్రే బడా నాయకులు అధికార బలంతో పోలీసులు ప్రహార ఏర్పాటు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. గిరిజనులు సెంటు భూమి ఇల్ల నిరన్మాణం కోసం అడిగితే పోలీసు ప్రహార పెట్టించడం చాలా బాధాకరం అన్నారు. ఈకార్యక్రమంలో కలికిరివాండ్లపల్లె లోని గిరిజనులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

**కేవి.పల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

మండలంలోని నూతనకాలువ పంచాయతీ దిన్నెవడ్డిపల్లెకు చెందిన మహిళ అనుమానాస్పద స్తితిలో మతిచెందినట్లు ఎస్పై లోకేష్ మంగళవారం తెలిపారు. మహిళ ఇంటిలోనే అనుమానాస్పదంగా మతిచెందిన విషయాన్ని కుటుంబ సభ్యులు తెలిపారని చెప్పారు. శవ పరీక్ష నిమిత్తం పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించి తండ్రి రెడ్డెప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్న ఎస్పై తెలిపారు.

## జాతీయ ఓబీసీ మహాసభకు హాజరైన బీసీ సంఘం నాయకులు

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



చలో తిరుపతి కార్యక్రమం సందర్భంగా కడప జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 60 మంది సభ్యులు తిరుపతిలో జరిగిన బీసీ జాతీయ ఓబీసీ మహాసభకు హాజరయ్యారు. ఈ సమావేశం జాతీయ స్థాయిలో అనేక మంది నాయకులు హాజరుకావడం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం జిల్లా బత్తల లింగ మూర్తి ఆధ్వర్యంలో హాజరైన ఈ సమావేశంలో జిల్లా ముఖ్య సలహాదారు సుంకేసుల ఖాదర్‌బాషా, రాష్ట్ర మహిళా కార్యదర్శి జయశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు అంజి, మునిరత్నం, సుధాకర్, కోశాధికారి శ్రీనివాసులు, యువజన అధ్యక్షులు సీఆర్ఐ సునీల్, నగర కమిటీ అధ్యక్షులు త్రివిక్రంరావు, మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షులు బత్తల బైరవుడు, జిల్లా నాయకులు సరోజమ్మ, లక్ష్మీ, సత్య జయలక్ష్మి, గోవింద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి జ్ఞాననిధి భారతదేశం..

**కడప కార్పొరేషన్, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



ప్రపంచానికి జ్ఞాన సంపదను అందించిన భారతదేశం సంగీతం, నృత్యం, వాస్తు శిల్పిలు, ప్రాచీన భాషలు వంటి సాంస్కృతిక విశిష్టతను కలిగి ఉన్నది. ఎన్నో జీవనదులు ప్రవహించి వ్యవసాయానికి ఆయువు పట్టు అయి అన్నపూర్ణ గా పిలవబడుతోందని రాష్ట్రీయ స్వయం సేవ సంఘ్ జిల్లా ప్రచారక్ వెంకట శేషు అన్నారు. మంగళవారం కడప శివశివాని హైస్కూలులో ప్రాచీన భారతదేశ వభవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతం త్ర్య సమరయోధుల వీరగాథల గురించి వివరించారు. ఎందరో త్యాగమూర్తుల పుణ్యఫలం ఈ భారతావని అని తెలిపారు. పుణ్య స్థలాల గురించి పిల్లలకు వివరిం చారు. గాంధీ, భగత్‌సింగ్, నేతాజీ, అల్లూరి సీతారామరాజు వంటివీరుల గురించి పేర్కొన్నారు. గంగా, సరస్వతి, సింధు, నర్మదా, కావేరి, తుంగభద్ర, యమునా, పెన్నా వంటి నదుల విశిష్టత గురించి చెప్పారు. రత్నగర్భపుణ్య స్థలాల, జీవ నదులు, సాంస్కృతిక వైభవం కలిగిన భారతదేశం పట్ల ప్రేమను కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం భారత మాతకు పూజ నిర్వహించారు. కార్యక్రమంలో శివ శివాని హైస్కూలు కరస్పాండెంట్ ఎం. రమణి, డైరెక్టర్ వి.నాగేంద్రారెడ్డి, ప్రిన్సిపల్ బి.శివప్రసాద్, హెడ్మాస్టర్ శివప్రకాష్, పీఈటీ అనిల్, ఉపాధ్యా యులు, సుష్మిత, మహాలక్ష్మి, సురేష్, జాకీర్, నారాయణస్వామి, మల్లికా, నరసింహా, కల్యాణ్, రేఖ, కృప, లక్ష్మీ ప్రసన్న, జ్యాలిత, లావణ్య, శబల, పద్మ, ఆశాలత, లక్ష్మీదేవి, ఉషారాణి, స్వయం సేవ కులు మురళీమోహన్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రీరామ్ కుమార్ పాల్గొన్నారు.

## కోనేరు రమణారెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా బట్టలు పంపిణీ

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

గోపికృష్ణ విద్యా సంస్థల ఛైర్మన్ ప్రదీప్ కుమార్‌రెడ్డి, సందీప్‌కుమార్‌రెడ్డి ఆధ్వ ర్యంలో కీర్తిశేషులు కోనేరు రమణా రెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని దివ్యాంగులకు బట్ట లు, స్వెట్టర్లు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. సందీప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగ కుటుంబాలలో ఉన్న నిరుపేద విద్యార్థులు చదువుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఆర్ఎఫ్‌యూ దివ్యాంగుల రాష్ట్ర సొసైటీ అధ్యక్షుడు అఫ్జల్ మాట్లాడుతూ దివ్యాంగులకు వారి కుటుంబాలలో ఉన్న నిరుపేద విద్యా ర్థులకు ఉచితంగా విద్యను అందిస్తానని చెప్పారు. ఆర్ఎఫ్‌యూ దివ్యాంగుల రాష్ట్ర సొసైటీ గౌరవాధ్యక్షులు చలపతిరావు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని దివ్యాంగులు, దివ్యాంగుల కుటుంబాలలో ఉన్న నిరుపేద విద్యా ర్థులు చదువుకునేందుకు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో ఆర్ఎఫ్‌యూ దివ్యాంగుల వయోవృద్దుల సేవా సొసైటీ గౌరవా ధ్యక్షులు చలపతిరావు, అల్తాఫ్, సావిత్రి, సంజీవ్‌కుమార్, రమణ, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఇండియా నెక్ట్స్ 100 ఫ్యూచర్ సిఐఓ అవార్డు విజేత శివానంద లహరి రెడ్డి

**బద్వేలు అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త**



ప్రతీ సంవత్సరం దేశవ్యాప్తంగా ఐ.టీ రంగంలో ప్రతిభావంతులైన 100 మంది భావి "చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (సీఐఓ)ల ఎన్నిక కోసం జరిగే సెలక్షన్స్ లో బద్వేలుకు చెందిన ఎలిచెర్ల శివానంద లహరి రెడ్డి విజేతగా నిలిచారు. ఈ సెల క్షన్సని 9.9 గ్రూప్ సంస్థ మరియు నెక్ట్స్ 100 సీ.ఐ.ఓ. జ్యూరీలు సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భముగా, ఆగస్టు 4 వ తేదీన ఆగ్రాలో ఘనంగా జరి గిన అవార్డు వేడుకలో శివానంద లహరి రెడ్డి అవార్డుతో పాటు సర్టిఫికేట్ నీ కూడా అందుకున్నారు. ఈ అవార్డుని అందుకోవటం పట్ల శివానంద రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, ఇటువంటి అవార్డులు భవిష్యత్తులో మరింత వుత్సాహంగా పని చేయడా నికి, కెరీర్ పురోగతి కి చాలా ఉపయోగ పడతాయి అని అన్నారు., ఎలిచర్ల శివానంద లహరి రెడ్డికి ఈ అవార్డు రావడం వలన పట్టణంలోని పలువురు నాయకులు, అధికారులు, వారి మిత్రులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఇటువంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు.

## తనపై వరద చేసిన ఆరోపణలపై విచారణ చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)



అధికారుల విధులకు వరద ఆటంకం కలిగిస్తున్నా ఎదురుగా ఉన్న మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పోలీసులు స్పందించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ అధికారుల విధులకు భంగం కలిగిస్తుంటే చూస్తూ నిలువరించే ప్రయత్నం పోలీసులు ఎందుకు చేయ లేదని ఆయన నిలదీశారు. సోమవారం ప్రభుత్వ సబ్ రిజిస్ట్రార్ అధికారులపై వ్యవ హరించిన తీరుపై నిరసనగా మంగళవారం ఆయన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా తనపై వరద చేసిన ఆరోపణలపై తక్షణమే విచారణ జరిపించాలని డిమాం డ్ చేశారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని క్షేత్రస్థాయి అధికా రులకు భరోసా కల్పించాలని, తన మాట వినలేదని అధికారు లపై చిందులేసిన మాజీ ఎమ్మెల్యే వరదరాజ రెడ్డి పై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజా మోహిద్దీన్, కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

**రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల చొరవతో ఎమ్మెల్యే రాచమల్లు దీక్ష విరమణ**

రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు డిఐజి శివరాం డిఆర్వో బాబులు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేపట్టిన దీక్ష శిబిరాన్ని చేరుకొని ఎమ్మెల్యే డిమాండ్ చేసిన విధంగా ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. అధికారుల హామీతో శాంతించిన ఎమ్మెల్యే రాచమల్లు మరియు వైసీపీ శ్రేణులు దీక్షను విరమించారు.

## ప్రజాదర్బార్ నిర్వహించిన వీరబల్లె మండల ఎంపిపి

**వీరబల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త**



మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి మంగళవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులకు, నాయకులకు ప్రజల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. అలాగే జరుగుతున్న పనులన్నీ సకాలంలో పూర్తయ్యేలా చూడాలని వారికి తెలిపారు. అలాగే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయా లేదా అని ఆరాతీయాలన్నారు. అనంతరం వీరబల్లిలోని రెండవ వార్డ్ మెంబర్ నార్జాల నాగ ప్రసాద్ సోమవారం కొన్న నూతన వాహనాన్ని ఎంపిడిఓ మల్లేశ్వరి తో కలసి బీగాలు ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం మండలంలోని గుర్రప్పగారిపల్లి వద్ద ఆర్‌కెటి రోడ్డు - నుండి వీరబల్లి రెడ్డివారిపల్లి వద్ద మట్లి యల్లంపల్లి - ఓడివీడు సి. టి.కే.తొాగటపల్లి, సి. టీ .కే.హరిజనవాడ ల గుండా పలు పల్లెలను కలుపుతూ రూ.308.62 లక్షలతో 5.60 కే.మీ గల రహదారులను జెడ్పీటీసీ శివరాం తో కలసి కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వంగిమల్ల సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, పెద్దవీడు సర్పంచి నాగిరెడ్డి ,సంఘంవాండ్ల పల్లి సర్పంచ్ నరసింహులు, పెద్దవీడు సింగిల్ విండో ప్రెసిడెంట్ అమర్నాథ్ రెడ్డి, వైసీపీ నాయకులు శ్రీరాములు రెడ్డి, సబ్బరామరాజు, రెడ్డప్ప రెడ్డి , జగిలి బాబు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్.ఐ.

**వీరబల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త**



ప్రస్తుతం విపరీతంగా పెరిగిపోతున్న ఆన్లైన్ మోసాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని సచివాలయాల్లో పనిచేసే మహిళా పోలీస్ సిబ్బందికి స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమావేశం ఏర్పాటు చేశాడు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు కు ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా మీ గ్రామ పంచాయతీలోని సచివాలయం పరిధిలో ప్రజలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా చూసుకోవాలన్నారు. మీ గ్రామ పరిధిలో ఎక్కడైనా అలాంటి అవాంఛనీయ సంఘటన జరిగితే తక్షణమే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పునరావాస గ్రామాల పనులు వేగవంతం చేయించండి

**- కలెక్టర్ గిరీష**

**రాజంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలంలో ఉన్న మంగంపేట గ్రామ పునరావాసాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి అక్కడ పనులు వేగవంతం చేయించాలని జిల్లా కలెక్టర్ గిరీష సూచించారు. మంగళవారం ఏపీఎండీసీ కార్యాలయంలో పునరావాస గ్రామాల లేఅవుట్ మ్యాప్‌ను పరిశీలిస్తూ గ్రామస్థులకు అందాల్సిన పరిహారం త్వరగా అందించి అక్కడ పనులను వేగవంతం చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల కొంత జాప్యం జరిగినా ఇకపైన ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామస్థులకు రావాల్సిన డబ్బులు సకాలంలో అందించి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. పునరావాస గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి లేఅవుట్లకు సంబంధించిన మ్యాప్‌ల ప్రకారం పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అహ్మద్‌ఖాన్, ఆర్డీవో రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ పుల్లారెడ్డి, సీపీఓ సుదర్శన్‌రెడ్డి, సర్వేయరు బెనర్జీ, స్థానిక వైసీపీ నాయకులు గుత్తిరెడ్డి హరినాథ్‌రెడ్డి, తల్లెం వెంకటరమణారెడ్డి, పలపుత్తూరు రామసుబ్బారెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, వడ్డీ సుబ్బారెడ్డి, కౌలూరి రమణారెడ్డి, సర్పంచ్ సుధాకర్, ఎంపీటీసీ హరిబాబు, గ్రామస్థులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 12 నుంచి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

**దువ్వూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఈనెల 12, 13 తేదీల్లో దువ్వూరు మండలం బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడప జిల్లా పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి వరుసగా రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు బహుమతులు ఉంటాయన్నారు. ఈ పోటీలు 12, 13 తేదీల్లో నిర్వహిస్తున్నామని జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేసి చేనేతలను ఆదుకోండి

**బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు విజ్ఞప్తి**

**ప్రొద్దుటూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త :**



ప్రొద్దుటూరు జమ్మలమడుగు ప్రాంతాల చేనేతలను ఆదుకునేందుకు తక్షణమే ప్రొద్దుటూరులో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు ఒక్కటే మార్గమని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు మంగళవారం విజయవాడలోని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందరేశ్వరి ని నేరుగా కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని చేనేతలను నేరుగా కలిశామన్నారు. ఈ సందర్భంగా వారు రంగంలో గిట్టుబాటు కావడం లేదని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బోరున విలపించారన్నారు. దాంతో చలించి పోయిన ఆయన ఈ సమస్యకు ఏకైక పరిష్కారం ప్రొద్దుటూరు, జమ్మలమడుగు మధ్య టెక్స్టైల్ పార్కు ఏర్పాటు ఒక్కటేనని అందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని హామీ తెలిపారు. చేనేతలకు ఇచ్చిన హామీ మేరకు మంగళవారం హుటాహుటిన విజయవాడకు చేరుకొని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని కలిసి ప్రొద్దుటూరు జమ్మలమడుగు నియోజకవర్గాలలో చేనేత వర్గాలు పడుతున్న ఇబ్బందులను కూలంకషంగా వివరించామన్నారు. చేనేతల ఇబ్బందులను దూరం చేయాలంటే ఈ ప్రాంతంలో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు ఒక్కటే మార్గమని తెలియజేస్తూ వినతి పత్రం అందించామన్నారు. చేనేతల కష్టాలు విని చలించిపోయిన పురందేశ్వరి తక్షణమే వినతి పత్రాన్ని కేంద్రమంత్రికి పంపి టెక్స్టైల్ పార్కు ఏర్పాటుకు తన శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. పేదల అభ్యున్నతి కోసం భారతీయ జనతా పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని ఈ విషయాన్ని చేనేత వర్గాలకు తెలియజేయాలని ఆమె కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు పి సుబ్రహ్మణ్యం కులసాల రామచంద్రుడు పాల్గొన్నారు.

## ఓబులేటి కుంటను పరిశీలించిన పిఆర్అండ్ ఆర్‌డి లీలావతి

**రామాపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త**



మండలంలోని సుద్దమళ్ళ గ్రామంలో ఉన్న అమృత్ సరోవర్ ఓబుల్ రెడ్డి కుంట కుంట పనులను మంగళవారం సెంట్రల్ పరిశీలకులు డాక్టర్ లీలావతి పరిశీలించారు. ఈ సందర్భంగా కుంట ఎంత లోతు ఉండాది? ఎంత విస్తీర్ణం ఎంతమంది కూలీలు చేశారు ఎంత పని చేసింది అని విషయంపై ఆమె ఉపాధి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ విషయంపై ఈ కుంటలో 6 లక్షల 70 వేల 950 రూపాయలకు కూలీలు పనులు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి ఏపీడి రెడ్డప్ప నాయుడు ఏపీవో ఏ సురేంద్ర నాథ్ రెడ్డి ఈసి శ్రీకాంత్ రెడ్డి బ్లాస్టర్ రంగారెడ్డి నాగేశ్వర్ రెడ్డి అమీర్ భాష నాగభూషణ్ రెడ్డి జలకల సిబ్బంది పాల్గొన్నారు.

## 21,22వ తేదీల్లో జరిగే ఏపీఎన్జీవో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త**



ఈ నెల 21,22 వ తేదీన విజయవాడలో జరిగే ఏపీ ఎన్జీవో రాష్ట్ర కౌన్సిల్ మహాసభలు విజయవంతం చేయాలని ప్రొద్దుటూరు తాలూకా ఎన్జీవో ప్రెసిడెంట్ కేజే రఘురామి రెడ్డి, కార్యదర్శి రామసుబ్బయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. విజ యవాడలో జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బండి శ్రీనివాస రావు, కేవీ శివారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సందర్భంగా ప్రొద్దుటూరు, మైదుకూరు, శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాదరెడ్డి, రఘురామిరెడ్డిలకు ఆహ్వానం పత్రికలను అందించి వారిని సభలకు రావాలని ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో అధ్యక్ష, కార్యదర్శులు కెజే రఘురామ్ రెడ్డి, జె.రామ సుబ్బయ్య, మైదుకూరు ప్రెసిడెంట్ చంద్రమౌళిలు కోరారు. అధ్యక్షులు రఘురామిరెడ్డి మాట్లా డుతూ ఈ మహా సభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఇతర మంత్రులు హాజరు అవుతారని, కావున రాష్ట్ర నలుమూలల నుండి ఉద్యోగులు సభను విజయవంతం చేయాలని, ప్రొద్దుటూరు తాలూకా పరిధిలోని ఉద్యోగులందరు రావాలని కోరారు. ఉద్యోగ సమస్యలయిన 12వ పే రివిషన్ కమిషన్ సీపీఎస్ నుండి ఓపీస్ రావాలని,కాంటాక్ట్ ఎంప్లాయిస్ రెగ్యులర్యేషన్, అవుట్ సోర్సియింగ్ ఎంప్లాయిస్, ఆశ కార్యకర్తల జీతాల పెరుగుదల మరి ఇతర సమస్యలమీద ముఖ్యమంత్రి ఈ నెల 21 వ తారీఖున అన్ని సానుకూలంగా ప్రకటిస్తారని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరు ఆశతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. సోమవారం ప్రొద్దటూరు సబ్ రిజిస్టర్ ఆఫీసులో నికి నాయకులు ప్రవేశించి ఉద్యగోలను బెదిరించడాన్ని ముక్త కంఠంతో యన్జిఓ సంఘ పరంగా ఖండిస్తున్నమ్మన్నారు. కార్యక్రమంలో సహ అధ్యక్షుడు సదా శివయ్య, ట్రెజరర్ ప్రమీల, వైస్ ప్రెసిడెంట్ జయంతి కుమారి, మధుసూదన్ రావు, ఆర్గనైసింగ్ సెక్రటరీ ప్రభంజన రెడ్డి, పాపిరెడ్డి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నా భూమి నా దేశం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**చిట్వేలి, ఆగస్టు 8 ప్రభాతవార్త**

జన్మనిచ్చిన ఊరి పరిశుభ్రతను, దేశం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల త్యాగాన్ని స్మరించుకుంటూ పుడమి తల్లికి నమస్కారం, వీరులకు వందనం ప్రకటించేందుకు ప్రభుత్వాలు చేపట్టిన 'నా భూమి నా దేశం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిట్వేలి మండల ఉపాదిహామీ ఎపిఒ చంద్రకళ మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈనెల 9వ తేదీ మొదలు కొని 12వ వరకు 4 రోజుల పాటు ఎంపిడిఒ శివరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిఒ పర్యవేక్షణలో మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడతామని ఆమె అన్నారు. శిలాఫలకం ఏర్పాటు, చెట్లను నాటడం, తమ గ్రామ, రాష్ట్ర, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తనపాత్రను పోషించే విధంగా ప్రతిజ్ఞ చేయించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలిపారు. గ్రామ ప్రతినిధులు అయిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ ప్రజలు, ఉపాదిహామి సిబ్బంది, కూలీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొని ప్రకటిత తేదీల్లో సదరు గ్రామాల్లో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎపిఒ చంద్రకళ కోరారు.

## యజుర్వేద వైదిక రత్న బిరుదు అందుకున్న పూజారీ వీరేశచార్యులు

**వీరేశచార్యులను సత్కరించిన పలువురు ఆర్యవైశ్యులు**

**బద్వేలు అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త**



శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయ స్వామి ప్రధాన అర్చకులు వీరేశచార్యులు యజుర్వేద వైదిక రత్న బిరుదు అవార్డు పొందిన సందర్భంగా మంగళవారం శ్రీవారి ఆలయంలో పూజారి వీరేశ చార్యులకు ఘనంగా సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, సెక్రటరీ జి, అంకయ్య, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు, అమ్మవారి శాల కమిటి సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్ తుమ్మలపెంట సురేష్ బాబు, తులసి వెంకట శివ నారాయణ, జొన్నలగడ్డ సుధాకర్, బండారు సురేష్ బాబు, వి.వి.రాఘవేంద్రతోపాటు పలు వురు చేతుల మీదుగా శాలువా పూలమాలతో సత్కరించి వారిని అభినందిం చారు, భవిష్యత్తులో ఇటువంటి అవార్డులు ప్రశంసాపత్రాలు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు, అనంతరం వేద పండితులు సి,మురళిదర్ శర్మ, కే,సుబ్రమణ్యం శర్మ, మాట్లాడుతూ పూజారి వీరేశచార్యులు చిన్న వయసు నుండి ఆధ్యాత్మికంగా పలు రకాల పూజలు నిర్వహించడం పట్ల వారి సేవలను గుర్తించి హైదరాబాదులోని లలిత కళాశాల సామాజిక సంస్థ రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం వారు సంయుక్తంగా సువర్ణ కంకణంతో సత్కరించి యజుర్వేద వైదిక రత్న బిరుదును ప్రధానం చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు.

## పంచాయతీ వార్డు ఉపఎన్నికకు నోటిఫికేషన్

**మైదుకూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త :**

మైదుకూరు మండలంలోని గ్రామపంచాయతీ నందు ఖాళీగా ఉన్న వార్డు ఉప ఏన్నికకు నోటిఫికేషన్ వెలువరించినట్లు ఎంపిడిఓ రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిప్పిరెడ్డిపల్లె గ్రామపంచాయతీలో 2వ వార్డు(మహిళా జనరల్ )ఉప ఎన్నికకు నోటిఫికేషన్ వెలువరించినట్లు అందుకు సంబంధించిన కాపీని ఆ ప్రకటనలో ఆయన విడుదల చేశారు. నామినేషన్ల గడువు ఈనెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఉదయం గం 10:30 ల నుండి సాయంత్రం 5గంటల వరకు మైదుకూరు మండల పరిషత్ కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందని అన్నారు. నామినేషన్ పత్రాల పరిశీలన ఈనెల 11వ తేదిన, ఉప సంహారణ ఈ నెల 14వ తేదీ అని. పోలింగ్ ఈనెల 19వ తేదీ ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరుగుతుందని అన్నారు. అదేరోజు మధ్యాహ్నం 2గంటల నుండి తిప్పిరెడ్డిపల్లె పంచాయతీ లో ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎన్నికల అధికారి సుధాకర్ అన్నారు.ఎన్నికలకు సంబంధించిన పత్రాలు తిప్పిరెడ్డిపల్లి కార్యదర్శి సుబ్బారాయుడు కు అందచేసినట్లు ఎంపీడీఓ రమణారెడ్డి తెలిపారు.

## వైవీయూలో దూరవిద్యా కోర్సులు

**10 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**వైవియూ, ఆగస్టు 8 ప్రభాతవార్త**




యోగివేమన విశ్వవిద్యాలయ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయేలా దూర విద్యా కోర్సులు ప్రారంబిస్తున్నట్లు యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్ వెల్లడించారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు. సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో వై వి యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వై. పి. వెంకటసుబ్బయ్య , ప్రిన్సిపల్ ఎస్ రఘునాథరెడ్డి, దూర విద్యా కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి, ఉపసంచాలకులు డాక్టర్ శ్రీధర్ బాబు లతో కలిసి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యా లయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ (సిడిఓఈ) విద్యా సేవలు ప్రారంభమయ్యాన్నారు. ఈ విద్య సంవత్సరం నుంచి ఎం.ఎ. ఎకనామిక్స్, ఇంగ్లీష్, చరిత్ర, జర్నలిజం, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, ఎం ఏ స్పెషల్ తెలుగు, ఎం కామ్ జనరల్ కోర్సులను ప్రారంభిస్తున్నట్టు వివరించారు. వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో ఉన్నత విద్యను విస్తృత పరిచేందుకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిస్తే ఆయన ఆకాంక్షల మేరకు ఏర్పాటైన వైవీయూ అనతికాలం న్యాక్ ఎ గ్రేడ్ పొంది అత్యున్నత విద్యాసంస్థగా నిలిచిందన్నారు. ఇంతటి అభివృద్ధికి కారణం ఇప్పటివరకు పనిచేసిన ఉపకులపతులు, అధ్యాపకుల సిబ్బంది సమస్య కృషి అన్నారు.

## కృత్రిమ మేధ ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయం కాదు

**ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి**

**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త**

విద్యారంగంలో కృత్రిమ మేధ సాంకేతికత ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయం కాదని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కృత్రిమ మేధ పరిజ్ఞానాన్ని బోధనకు వినియోగించేందుకు సిద్ధమవుతున్నట్లు సిఎస్ జవహర్ రెడ్డి ప్రకటించడం పట్ల ఆయన ఈ విధంగా స్పందించారు. విద్య ద్వారా విద్యార్థి మూర్తిమత్వ వికాసం, జ్ఞానాభివృద్ధి జరుగుతుందన్నారు. ఇది కేవలం ఉపాధ్యాయుని ద్వారా మాత్రమే ప్రక్రియ అని, ఉపాధ్యాయుని స్థానంలో ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రత్యామ్నాయంగా చూపిన ఆస్థానం భర్తీ చేయలేనిది అన్నారు. 'గురువు లేని విద్య గుడ్డి విద్య' అని పెద్దలు చెప్పినట్లు ఉపాధ్యాయుడు లేకుండా జరిగే శిక్షణ ప్రక్రియ వల్ల విద్యార్థి అభివృద్ధి కాలేడన్నారు. ప్రపంచంలోనే ఎందరో ప్రముఖ మానోవిజ్ఞాన శాస్త్రవేత్తలు సైతం విద్యలో ఉపాధ్యాయుని యొక్క కీలకపాత్ర గురించి ఎన్నో పరిశోధనలు కూడా చేశారని చెప్పారు. విద్యలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించవచ్చు కానీ సాంకేతిక పరిజ్ఞానమే ప్రత్యామ్నాయం అని చెప్పడం అవివేకమన్నారు. రాష్ట్రంలో కుంటుబడిన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేలా చర్యలు తీసుకోవడంతో పాటు విద్యా బోధన చేసే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటుపడాల్సింది పోయి ఇలాంటి నిరుపయోగమైన పద్ధతులను ప్రవేశపెట్టడం మానుకోవాలని హితవు పలికారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎస్.ఐ. వెంకట శివకుమార్**

**గాలివీడు, ఆగస్టు 8 ప్రభాతవార్త :**



సమాజంలో రోజు రోజుకి ఆన్లైన్ సైబర్ మోసాలు, ఎటిఎం ఓటిపి తదితర లాంటి నేరాలు పెచ్చు మీరుతున్నాయని ఎస్ఐ వెంకట శివ కుమార్ అన్నారు. ఇవి చట్టరీత్యా నేరమని ఎవరికైనా ఇలాంటి సంఘటనలు జరిగితే నేరుగా గాలివీడు పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. మంగళవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అలాగే ఇంటర్నెట్‌లో సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయని మొబైల్ ఫోన్‌లలో వచ్చే యాప్‌లను, మెసేజ్‌లను ఓపెన్ చేయొద్దని హితవుపలికారు. అపరచితుల ఫోన్ కాల్ లు లిఫ్ట్ చేసి మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ వివరాలు చెప్పవద్దని సూచించారు. ఎవరైనా తెలియక సైబర్ నేరగాళ్ల చేతుల్లో డబ్బులు పోగొట్టుకుంటే ఇరవై నాలుగు గంటల్లో పూర్తి వివరాలు సమీప బ్యాంక్ కు అలాగే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే 1930 నెంబర్ కు ఫోన్ చేసి మీ పేరు, బ్యాంక్ అకౌంట్, నెంబర్, వ్యాలెట్ పేరు లాంటివి స్క్రీన్ షాట్‌తో సహావివరాలు అందించాలని తెలిపారు. ప్రజలంతా ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని ఈసందర్భంగా ఎస్ఐ కోరారు.

## వార్డు ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**గాలివీడు, ఆగస్టు 8 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని గాలివీడు గ్రామ పంచాయితీ నందు ఖాళీగా ఉన్న వార్డులకు నోటిఫికేషన్ వెలుబడడం జరిగినది. గాలివీడు గ్రామ 5,10 వ వార్డులకు నామినేషన్ లు స్వీకరిస్తామని, మండల అభివృద్ధి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని, పదవ తేదీ లోపు నామి నేషన్ దరఖాస్తు చేసుకోవచ్చని ఈసందర్భంగా అధికారులు తెలియజేశారు.

## హరివరాశనం శతాబ్ది ఉత్సవాల్లో సుదర్శన్‌శర్మకు సన్మానం

**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు అయ్యప్ప స్వామి దేవస్థానం అర్చకులు బండాత్మకూరు సుదర్శ న్‌శర్మకు రాచవీడు అయ్యప్ప సేవాసమితి జాతీయ స్థాయి విశిష్ట సేవా పుంస్కారాన్ని శర్మకు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి నగరంలోని టిటిడి మహతి ఆడిటోరియంలో రాచవీడు అయ్యప్పసేవాసమితి అధ్యక్షులు సుబ్రమణ్యంగుప్తా ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు శర్మ తెలిపారు. హరిహరాశనం శతాబ్ది ఉత్స వాలు నిర్వహించిన సందర్భం లో శర్మకు విశిష్ట సేవా పురస్కారం అందించినట్లు తెలిపారు. తమకు అందజేసిన సేవా పురస్కారాన్ని జన్మజన్మల స్మరించుకుంటూ ఉంటానని శర్మ పేర్కొన్నారు.

## ఉపాదిహామి పథకం ద్వారా నా భూమి నాదేశం

**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త**

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఈనెల 9 నుండి 14వ తేది వరకు నా భూమి నా దేశం కార్యక్రమాన్ని రైల్వేకోడూరు మండలంలో నిర్వహిస్తున్నట్లు ఉపాదిహామి ఎపిఒ ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో శిలాఫలకాల ఆవిష్కరణ, ప్రతిజ్ఞ, భూమికి వందనం, అమరవీరులకు సత్కారాలు తదితర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాది సిబ్బందికి సూచించారు.

## నత్తనడకన ఓటరు సమగ్ర సర్వే

**కలికిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

కలికిరి మండలంలో ఓటరు సమగ్ర సర్వే కార్యక్రమం అధికారుల పర్య వేక్షణా లోపంతో నత్తనడకన జరుగుతున్నది. బీఎల్ఓలుగా నియమించిన సచివా లయ సిబ్బంది గ్రామాలకు వెళ్లకుండా సచివాలయాలకే పరిమితం కావడంతో సర్వే సక్రమంగా జరగడం లేదు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు బీఎల్ఓలు ఓటరు లిస్టు తీసుకొని ఇంటింటికి వెళ్లి ఓటరు సమగ్ర సర్వే నిర్వహించాల్సి ఉంది. ఆ సర్వేలో చనిపోయిన వారిని తొలగించడం, ఓటరుగా అర్హత ఉన్న వారిని కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలి. మొదటి రోజు మాత్రం బీఎల్ఓలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు బూతుల వద్దకు వెళ్లి ఓటరు లిస్టు పర్యవేక్షిస్తూ ఫొటోలు దిగడం జరిగింది. ఆ తరువాత సర్వేపై బీఎల్ఓలు వారిని పర్యవేక్షించాల్సిన అధికారులు సమగ్ర సర్వేపై దృష్టి పెట్టడం లేదు. వాలంటీర్ల ద్వారా కొత్త ఓటర్లకు సంబంధించి సంబంధిత పత్రా లు సేకరిస్తున్నారని బీఎల్ఓలపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా మండల స్థాయి అధికారులు, బీఎల్ఓలు గ్రామాలకు వెళ్లి ఓటరు సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించి ఓటరు జాబితాను పరిశీలించి ఓటరు లిస్టు తయారయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## రైతులకు పట్టుపరిశ్రమపై శిక్షణ

**కురబలకోట, ఆగస్టు 8 ప్రభాతవార్త :**



కురబలకోట మండలం ఎర్రబల్లి పంచాయితీకి చెందిన రైతు బరోసా కేంద్రంలో మంగళవారం పట్టుపరిశ్రమపై రైతులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టుపరిశ్రమశాఖ ఏడి రామ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం పట్టు పరిశ్రమ ద్వారా రైతులకు వివిధ రాయితీ పథకాలు కల్పిస్తోందన్నారు. మల్బరీ తోటల పెంపకాలు, షెడ్ల నిర్మాణానికి పట్టుగూళ్ళ పెంపకానికి మద్దతు ధరలు కల్పిస్తోందన్నారు. రైతులు పట్టుపరిశ్రమపై ఆసక్తి పెంచుకొని ఆర్థికాభివృద్ధి చెంద వచ్చునని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎర్రబల్లి సర్పంచ్ నాగరత్నఈశ్వర్, ఎంపిటిసి రవీంద్రారెడ్డి, విఎస్ఏ భ్రమరాంబ,పట్టుపరిశ్రమ అధికారి రసూల్ రైతులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేటినుంచి 15వరకు ఆజాదిక అమృత మహోత్సవాలు

**కురబలకోట, ఆగస్టు 8 ప్రభాతవార్త :**

ఆజాదిక అమృత మహోత్సవాలు బుదవారం నుంచి 15వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ దిలీప్‌కుమార్ తెలిపారు. 9న అంగళ్ళు, కురబలకోట, కడప క్రాస్, 10న నందిరెడ్డిగారిపల్లె, తెట్టు, చింతమాకులపల్లె, 14న దాదంవారిపల్లె, ముది వేడు, పిచ్చలవాండ్లపల్లె, ఎర్రబల్లి, మట్లివారిపల్లె గ్రామాల్లో నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం నాభూమి, నాదేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం, ఆజాదిక అమృత మహోత్సవం వేడుకలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పంచాయతీ వార్డులకు నోటిఫికేషన్

**రామసముద్రం, ఆగస్టు 8 ప్రభాతవార్త**



మండలంలోని గ్రామ పంచాయతీలో ఖాళీగా ఉన్న వార్డులకు నోటిషికేషన్స్ వెలువరించినట్లు ఎన్నికల అధికారి ఎంపిడిఓ నారాయణస్వామి ప్రకటన లో తెలిపారు. రామసముద్రం 11వార్డు నడింపల్లె 4వ వార్డు రాగిమాకులపల్లె 1వ వార్డు ఎలవానెల్లూరు 2వార్డు నోటిఫికేషన్ వెలువ రించునట్లు తెలిపారు. నామినేషన్ 9న ఉదయం 10.30గంటల నుంచి సాయం త్రం 5గంటల వరకు ఈనెల 10న చివరితేది అన్నారు. 11న పరిశీలన, 12న ఉపసంహరణ, 14న తుదిజాబితా వెలువరించడం జరుగుతుందన్నారు. 19న పోలింగ్ ఉదయం నుంచి 1 గంట వరకు ఉంటుందన్నారు. ఓట్లు లెక్కింపు అదే రోజు మద్యాహ్నం 2గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## జిల్లా స్థాయి పరుగుపోటీల్లో మండల విద్యార్థులు ఫస్ట్

**రామసముద్రం, ఆగస్టు 8 ప్రభాతవార్త :**



జిల్లా స్థాయిలో జరిగిన పరుగు పందెంలో మండల విద్యార్థులు మొదటి బహుమతి గెలుపొందినట్లు ఉపాధ్యా యుడు నారాయణస్వామి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్ర మైన రాయచోటీలోని జూనియర్ కళాశాల ఆవరణలో సమగ్ర శిక్షణ నిర్వహించిన జిల్లా స్థాయి దివ్యాంగుల పరుగు పందెంలో రామసముద్రం జడ్పిహైస్కూల్‌కి చెందిన దివ్యాంతులు శివకుమార్, లతాశ్రీ, కిరణ్‌సాయిలు మొదటి బహుమతి సాధించారు. వీరికి డిఈఓ పురు షోత్తం చేతుల మీదుగా బహుమతులు అందజేసి నట్లు నారాయనస్వామి తెలి పారు. బహుమతులు పొందిన విద్యార్థులను ఎంఈఓ హేమలత, అంజినే యులు, హెచ్‌ఎం చిట్టిబాబు, భవిత, నాగేంద్ర అభినందించారు.

## టిడిపి నాయకులపై కేసు నమోదు

### హైకోర్టును ఆశ్రయించిన నాయకులు

**మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఐదురోజుల క్రితం అన్న మయ్య జిల్లాలోని అంగళ్ళు, చిత్తూరు జిల్లాలోని పుంగనూరు బైపాస్ మార్గంలో పర్యటించినపుడు జరిగిన అల్లర్ల ఘటనలపై టిడిపి నాయకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులకు సంబందించి టిడిపి నాయకులు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించినట్లు తెలి సింది. చంద్రబాబు పర్యటనలో జరిగిన గొడవలకు సంబంధించి పోలీసులు టిడిపి జాతీయ కార్యదర్శి నల్లారికిషోర్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి, రాజంపేట టిడిపి అభ్యర్థి గంటానరహరి, తెలుగుయువత రాష్ట్ర అధ్య క్షులు శ్రీరామచినబాబులతో పాటు పలువురిపై కేసు నమోదు చేయడం జరిగింది. పోలీసులు నమోదు చేసిన కేసులకు సంబంధించి బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. ఇప్పటికే అంగళ్ళు, పుంగనూరు ప్రాంతాలకు సంబం ధించి సుమారు 70మందికిపైగా పోలీసులు కేసులు నమోదు చేసినట్లుతెలిపారు. వీరిలో పలువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇంకా కేసుల్లో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తల కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

## గద్దర్ మృతిపై వీసీకే నాయకులు నివాళులు

**మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :**

ప్రజాగాయకుడు, యుద్దనౌక, యుగకర్త గద్దర్ ఆకస్మిక మృతిపై వీసీకే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ చేసిన సేవలను కొనియాడారు. తన ఆట, పాట, మాటలతో గొప్ప సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్వహించి తన కాలాన్ని మార్పువైపు నడిపిన యుగకర్త గద్దర్ అని కొనియాడారు. హైదరాబాద్‌లో గద్దర్ అంతిమయాత్రలో పాల్గొనడం జరిగిందన్నారు. 2018, 2023లో గద్దరన్న మదనపల్లెకు విచ్చేసిన విషయాలను గుర్తు చేసుకొని ఆయనతో ఉన్న అనుబం ధాన్ని తెలిపారు. ఆయన మృతికి సంతాపం తెలియజేశారు.

## 15 లీటర్ల నాటుసారా- 400 లీటర్ల ఊట ధ్వంసం : కేసు నమోదు

**పీలేరు, ఆగస్టు 8 ప్రభాతవార్త:**



మండలంలోని గూడరేవుపల్లె పంచా యతీలోని మర్రిమాకులపల్లె తాండా గ్రామం చుట్టుపక్కల గల అడవిలో దాడు లు చేయగా సుమారు 400 లీటర్ల నాటుసార ఊట ధ్వంసం చేశారు. అనంతరం జాండ్ల తాండా గ్రామంలో దాడులు చేయగా మూడే కుసుమనాయక్ వద్ద 15 లీటర్ల నాటుసారా కలిగి ఉండగా అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్ తెలిపారు. ఈదాడులలో ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది యోగానంద, సుధాకర్, బాలకష్ణ, గంగా మహేశ్వరి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి విజయశేఖర్‌రెడ్డికి లేదు

### మేడా వర్గీయుల ధ్వజం

**రాజంపేట అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త**



సుండుపల్లె మండలంలో అవినీతి అక్రమాలకు పాల్పడి ప్రజల చేత ఛీ కొట్టించుకున్న విజయశేఖర్‌రెడ్డికి ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిని విమర్శించే స్థాయి లేదని వైసిపి అధికార ప్రతినిధి బొల్లినేని రామ్మోహన్‌నాయుడు అన్నారు. మంగళ వారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ సుండుపల్లె మండ లంలో జగనన్న కాలనీల పేరుతో మేడా విజయశేఖర్‌రెడ్డి అక్రమాలకు పాల్పడ డంతో అక్కడ బాధ్యతల నుంచి ఎమ్మెల్యే తప్పించారని గుర్తు చేశారు. ఒక మండ లానికి బాధ్యతలు అప్పగించి పార్టీ కోసం పనిచేయాలని నియమిస్తే తప్పుదారిలో వెళ్లి పార్టీకే తీవ్రనష్టం వాటిల్లేలా ప్రవర్తించడంతోనే బాధ్యతల నుంచి ఎమ్మెల్యే తప్పించారన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించడం, విక్రయించడం చేసిన ఘనత కూడా అతనికే ఉందన్నారు. ఆధారాలతో సహా సమాచారం ఉందని గుర్తు చేశారు. అందుకే పార్టీ బాధ్యతల నుంచి పక్కన పెట్టడంతో ఓర్చుకోలేక ఎమ్మెల్యే పైన, పార్టీ పైన ఆరోపణలు చేస్తూ విమర్శలు చేస్తున్నారని, పద్ధతి మార్చుకోక పోతే సహించేది లేదని స్పష్టం చేశారు. స్థాయి మరచి మాట్లాడటం మాను కోవా లని హితవు పలికారు. తెలుగుదేశం టిక్కెట్ తనకేన న్నట్లు ప్రకటనలు చేస్తూ సొంత డబ్బా కొట్టుకుంటున్నారని ఇలాంటి అవినీతి పరుని పట్ల జాగ్రత్త ఉండా లని ఎద్దేవా చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు మందరం గంగిరెడ్డి, కృష్ణారావు, గంగా

## సమస్యలపై మున్సిపల్ కార్మికులు మానవహారం

**మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :**



సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్మికులు మంగళవారం బెంగు ళూరు బస్టాండులో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియో జకవర్గ కార్యదర్శి కె.మురళి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వర్రి సురేష్‌కుమార్‌లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక చట్టాలను పూర్తిగా కార్పోరేట్ వ్యవస్థకు అనుకూలంగా మార్చేశారన్నారు. కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన పనులకు వేతనాలు చెల్లించడంలో అధికారులు జాప్యం చేస్తున్నా రన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు కూడా నెరవేర లేదన్నారు. సుప్రీంకోర్టు ఆర్డెనిన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవా, మస్తాన్, తిరుమల, నాగరాజు, వరప్రసాద్, వాసు, కార్మికులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో శాంతిని పునరుద్దరించాలి

### సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్

**మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :**



మూడునెలలుగా మణిపూర్‌లో నెలకొన్న ఘటనలను అదపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిం దని పట్టణ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి తీవ్రం గా ఖండించారు. మంగళవారం మణిపూర్ మరణకాండను నిరసిస్తూ కర పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వ నిర్లక్ష్య వైఖరి వల్లే మణిపూర్‌లో హత్యాకాండకు గురయ్యారన్నారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారన్నారు. గుజరాత్‌లో ముస్లింలపై జరిగిన దాడుల వల్లే మణిపూర్‌లో కుకీలు, మైనార్టీ, క్రిష్టియన్లపై జరుగుతున్నా యన్నారు. మణిపూర్ ఘటనను వెంటనే శాంతిపరచాలన్నారు. కరపత్రాలను పట్టణమంతా పంచి పెట్టారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్, పవన్, కార్మిక నాయకులు సుందర్, శివ పాల్గొన్నారు.

## మా కుమారున్ని ఆదుకోండి

### తల్లిదండ్రులు దాతలను వేడుకోలు

**మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :**



అభం..శుభం తెలియని 13నెలల బాలుడు కిడ్నీ సమస్యతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడని దాతలు ఆదు కోవాలంటూ తల్లిదండ్రులు మంగళవారం పలువురిని వేడుకొన్నారు. సోషల్ మాధ్యమాల ద్వారా వీరు విన్నవించుకోవడం జరిగింది. అన్నమయ్య జిల్లాలోని కురబలకోట మండలం కురబలకోటకు చెందిన రియాజ్ అనే అతనికి రిహాన్ అనే 13నెలల బాలుడు ఉన్నాడు. ఈ బాలుడు గత మూడునెలలుగా అనారోగ్యంతో బాధపడు తున్నాడు. బెంగుళూరులోని సైన్ జాన్స్ ఆసుపత్రిలో బాలునికి చికిత్సలు నిర్వ హించగా కిడ్నీ, లివర్, థైరాయిడ్, బ్లడ్‌ఇన్‌పెక్షన్, యూరిన్ ఇన్‌పెక్షన్‌తో బాధపడుతున్నాడని వైద్యులు చెప్పడం జరిగిందన్నారు. మెరుగైన వైద్య చికిత్సల కోసం ఎక్కువ ఖర్చు అవుతుందని వైద్యులు సూచించడంతో ఆర్థిక స్థోమత లేక దాతలను సాయం కోరుతున్నామని తల్లిదండ్రులు తెలిపారు. దాతలు 9000402877 ఫోన్‌పే నెంబర్‌కు సంప్రదించాలని వారు కోరారు.

## ఓటర్ల జాబితాకు సహకరించండి

### ఆర్డీఓ ఎంఎస్.మురళి

**మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :**



ఓటర్ల జాబితా తయారీకి ఇంటింటికి వచ్చే బూత్‌లెవల్ అధికారులకు (బిఎల్ఓ) లకు సహకరించాలని ఆర్డీఓ ఎంఎస్. మురళి తెలిపారు. ఓటర్ల జాబితాకు సంబంధించి మంగళవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఆర్డీఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లా డుతూ ఓటర్ల జాబితా తయారీకి ఈనెల 21న చివరితేది ఉండడంతో రాజకీయ నాయకులు సహకరించాలన్నారు. ఓటర్ల మార్పు, చేర్పు, తప్పులపైన బిఎల్ఓ లకు తెలియజేసి ఓటర్ల జాబితా నిక్కచ్చిగా ఉండేలా చూడాలన్నారు. వాలంటీర్లు ఎవరూ ఓటర్ల జాబితా వ్యవహారంలో జోక్యం చేసుకోరని వెల్లడించారు. ఇప్పటికే 20రోజుల నుంచి పట్టణంలో ఓటర్ల జాబితాకు సంబంధించి బిఎల్ఓలు కసరత్తు చేస్తున్నారన్నారు. ప్రధానంగా రాజకీయ పార్టీ నాయకులు సహకరిస్తే బోగస్ ఓటర్లను పూర్తిగా తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, తహశీల్దార్ మహమ్మచాంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిసాహెబ్, సిపిఐ క్రిష్ణప్ప, సిపిఎం శ్రీనివాసులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## రూ.40వేలు విలువ చేసే కాపీ పొడి చోరీ

**దువ్వూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కడప-కర్నూలు జాతీయ రహదారిలో సోమవారం రాత్రి సినిమా పక్కిలో కార్గో వాహనంలోని రూ.40వేలు విలువ చేసే కాపీ పొడిని చోరీ చేశారు. కడప నుంచి కార్గో వాహనంలో రాంభూపాల్‌రెడ్డి అనే డ్రైవరు వాహనాన్ని నడుపుతుండగా ముందుగా ఒక వ్యక్తి మోటారు సైకిల్‌తో తక్కువ స్పీడుతో అడ్డంగా ఉంచాడు. దీంతో కార్గో వాహనం వేగం తగ్గగా వెనక వైపున కార్గో వాహనం తలుపు పగలగొట్టి వాహనం పోతుండగానే వాహనంలోని 10 బస్తాల కాపీ పొడిని దొంగతనం చేశారు. ఈ విషయాన్ని మండల పరిధిలోని కృష్ణంపల్లె సచివాలయానికి చెందిన ఓ ఉద్యోగి 100కు కాల్ చేయగా ఆ నెంబరు ద్వారా కార్గో వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. అప్పటికి డ్రైవరు కిందికి దిగి చూసుకోగా తన వాహనంలోని 10 బస్తాల కాపీ పొడీ చోరీకి గురైందని ఫిర్యాదు చేశాడు. డ్రైవరు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## ఎస్ఆర్ఐటీలో ఎంబీఏ ఫేర్‌వెల్ డే

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విభాగంలో మంగళవారం ఘనంగా ఫేర్ వెల్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి మాట్లా డుతూ ప్రతి విద్యార్థి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. కర స్పాండెంట్ వీరకల్యాణ్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని కళాశా లకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. ఫేర్‌వెల్‌డే సందర్భం గా సీనియర్లు జూనియర్లతో పరస్పర అనుబంధాలను గుర్తు చేసుకొని నృత్యా లతో, కేరింతలతో సీనియర్లకు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి, అకడమిక్ డీన్ డా.వై.సుబ్బారెడ్డి, ఎంబీఏ హెచ్ ఓడీలు షబానాబీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## శబ్దకాలుష్యానికి కారణమైన ద్విచక్ర వాహనాలు సీజ్

### - ట్రాఫిక్ సీఐ యుగంధర్

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



భారీ శబ్దాలు చేసేలా సైలెన్సర్లను మార్చి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడంతో పాటు జరిమానాలు విధిస్తామని ప్రొద్దు టూరు ట్రాఫిక్ సీఐ యుగంధర్ హెచ్చ రించారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలతో అధిక శబ్దం వెలువడే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్‌ను మార్చి నిషిద్ధ లైసెన్సర్లు బిగించి నడుపుతున్న వాహనాలు సీజ్ చేసి సైలెన్సర్లను తొలగించి ఆయా వాహన యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. భారీ శబ్దాలను చేస్తున్న వాహనాల వల్ల గుండె జబ్బులు కలిగిన వారు, వయసు మీద పడిన వృద్ధులు భయపడుతున్న పరిస్థితులు ఎదురవు తున్నాయని చెప్పారు. కంపెనీ ద్వారా తక్కువ శబ్దం కలిగిన లైసెన్సర్ల స్థానంలో కొందరు ఇతర సైలెన్సర్లను బిగించి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నారని సీఐ యుగంధర్ తెలిపారు. అలాంటి వాహనాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలపై కేసులు నమోదు చేస్తామని ఆయన వివరించారు. వాహనదారులు తమ వాహనాల నుంచి అధిక శబ్దం రాకుండా చూసుకోవాలని సూచించారు.

## రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**రాయచోటి ఆగస్టు 8, ప్రభాతవార్త**



రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ మరియు వైద్య బృందం డాక్టర్ జీనత్ బేగం, డాక్టర్ వెంకట శివ, డాక్టర్ అనిల్ ల ఆధ్వర్యంలో అరుదైన శాస్త్ర చికిత్స నిర్వహించారు. రాయచోటి ఆసుపత్రి చరిత్రలో ఇంతవరకు ఇలాంటి కష్టతరమైన శస్త్ర చికిత్స నిర్వహించడం ఇదే మొదటిసారి అని వైద్యులు పేర్కొన్నారు. సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ దుద్యాల గ్రామానికి చెందిన కవిత అనే మహిళ రెక్టో వేజైనల్ ఫిస్టులాతో రెండు సంవత్సరాల నుంచి బాధపడుతూ ఉండేదని తెలిపారు. ఈ రెక్టో వేజైనల్ ఫిస్టులా అంటే మలము యోని ద్వారా బయటికి రావడం అని అర్థం అన్నారు. ఈ సమస్యను పేషెంట్ కవిత డాక్టర్ జీనత్ బేగం ను సంప్రదించి కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లేందుకు మా దగ్గర డబ్బులు లేవని ఈ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఆపరేషన్ చేసి వైద్యం అందించాలని కోరడం జరిగిం దన్నారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు పేషెంట్ వాళ్ల బంధు వుల అనుమతి తీసుకుని వైద్యుల బృందంతో కలసి ఆపరేషన్ చేయడం జరి గిందన్నారు. ఆపరేషన్ అయిన తర్వాత పేషెంట్ కవిత చాలా సంతోషంగా ఉందని తెలిపారు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంతటి కష్టతరమైన ఆపరేషన్లు చేసేందుకు వైద్యులు అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు. అనస్థీషియా డాక్టర్లు వెంకట శివ, డాక్టర్ అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వము అనుభవం కలిగిన వైద్యులను ఈ ఆసుపత్రిలో నియమించి వైద్య సేవలు అందిస్తున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## గడప గడపలో సమస్యల పరిష్కారం

### - ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

**కమలాపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇందులో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమ స్యల ప్రజావేదికగా కొనసాగిందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని లేటపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటి వద్దకు వెళ్లి ప్రభు త్వం నుంచి మంజూరు అయిన ప్రభుత్వ పథకాలు ఏ మేరకు అందాయని ఇంకా ఏవైనా రావాల్సి ఉందా అంటూ ఎమ్మెల్యే ఇంటి యజమానులను అడిగి తెలుసు కున్నారు. ఇంటి స్థలాలు కావాలని, గృహ నిర్మాణాలు మంజూరు చేయాలని, కొత్త రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు కావాలంటూ ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవిం చుకున్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయాలంటూ ఆదేశించారు. అదే విధంగా గ్రామ స్థాయిలో డ్రైనేజీ కాలువ నిర్మాణాన్ని చేపట్టాలని వర్షాకాలంలో వీధుల్లో మడుగు నిలబడి అసౌకర్యంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. కొంత మంది అమ్మఒడి పడలేదని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గృహానికి అందాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. కార్యక్రమంలో మండల అధికా రులు, తహసీ ల్దారు సరస్వతి, ఎంపీడీవో శేషాచలపతి హౌసింగ్, ఏఈ ప్రతాప్ రెడ్డి, విద్యుత్తు ఏఈ చాంద్‌బాషా, ఏపీఎం అపర్ణ, స్థానిక నాయకులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు తెదేపా అండగా నిలుస్తుంది

### - మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు

**తంబళ్లపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



మాజీ సీఎం చంద్రబాబునాయుడు పర్యటనలో అక్రమ కేసులు బనాయిం చిన తెదేపా కార్యకర్తలకు తెదేపా అండగా నిలుస్తుందని మాజీ మంత్రి కాలువ శ్రీని వాసులు హామీ ఇచ్చారు. మంగళవారం గత చంద్రబాబు పర్యటనలో వైకాపా నాయకులు దాడిలో గాయపడిన కార్యకర్తల పరామర్శలో భాగంగా కోసువారిపల్లె పంచాయతీ బేరిపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులుతో పాటు అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్‌లు కార్యకర్తలతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు కార్యకర్తలతో మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనలో వైకాపా నాయకులు కావాలని దాడులకు పాల్పడితే పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారి తెదేపా కార్యకర్తలపై కేసులు నమోదు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమ అరెస్టులకు పాల్ప డుతున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలే వారికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయ మన్నారు. చంద్రబాబు పర్యటనలో లేని కార్యకర్తలను సైతం కేసుల్లో ఇరి కించి పైశాచిక ఆనందంతో ఎంతో కాలం నిలవదన్నారు. జడ్పీ ప్లస్ భద్రత కలిగిన మాజీ సీఎం చంద్రబాబునాయుడు పర్యటనను అడ్డుకోవడం ప్రజా స్వా మ్యాన్ని అవహేళన చేయడమే అన్నారు. వైకాపా నాయకులు చేసిన దౌర్జన్యాలకు బదులు తీర్చుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులో తెదేపా కార్యకర్తలపై దాడులకు దిగితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల మహిళా నేత సిద్దమ్మ, కొట్టి వెంకటరమణ, సోమశేఖర్, తెలుగు యువత అధ్యక్షుడు గంగరాజు, గోపిదిన్నె సుధాకర్, తాతిరెడ్డి, బేరి బాబు, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, తంబళ్లపల్లె మాజీ వైస్ ప్రెసిడెంట్ మణి, మ్యూజికల్ శివ, నర్సరీ శివ, ఎద్దులవారికోట మధుసూదన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల భూములు పెద్దలకు కట్టబెట్టడం తగదు

**ప్రొద్దుటూరు ఆగస్టు 8, ప్రభాతవార్త**



పేదల భూములు పెద్దలకు కట్టబెట్ట డం తగదని సిపిఐ నాయకులు పేర్కొ న్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వ హించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొత్తపల్లె పంచాయతీ సుందరయ్య కాలనీలో పేదలకు ఇవ్వాల్సిన భూములను అన్యాక్రాంతం చేస్తూ పెద్దలకు కట్టబెడు తున్నారని వివరించారు. గతంలో ఎస్టీలకు కేటాయించిన భూములకు డికేటీ పట్టాలు ఇచ్చారని, మిగిలిన భూమిని పేదవారికి కాకుండా రెవిన్యూ అధికారు లు కుమ్మక్కై ప్రవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్నారని, ఒకే తేదీన ఏ విధివిధానాలకు లోబడి పాస్ పుస్తకాలు ఇచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు. ఈవిధంగా ఉన్నత వర్గాల వారికి కేటాయించిన భూములు అమ్ముకునే ప్రయత్నాలు చేసి, తహసీల్దార్ కార్యాలయంలో చలనాలు కూడా చెల్లించారని, వారికి ఏ తేదీన రిజిస్టర్ చేశారని, డాక్యుమెంట్లు సక్రమంగా లేవని, డీ నోటిఫై కోసం కూడా వారు దరఖాస్తు చేసుకున్నారని, ఈ భూమి నిషేదిత భూమి అని వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆ భూమి డీ నోటిఫై చేయడం తగదని, కావున సమగ్ర విచారణ జరిపి పేదలకు భూమి అందించాలని డిమాండ్ చేశారు.

## దివ్యాంగులకు వస్త్రాలు పంపిణీ

**ప్రొద్దుటూరు ఆగస్టు 8, ప్రభాతవార్త**



గోపికృష్ణ విద్యా సంస్థల ఛైర్మన్ ప్రదీప్‌కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ సందీ ప్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం దివంగత కోనేరు రమణా రెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలో దివ్యాంగులకు చీరలు, దుస్తులు , స్వెటర్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. సందీప్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ దివ్యాంగ కుటుంబాలలో ఉన్న నిరుపేద విద్యార్థులు చదువుకునేం దుకు తమ వంతు సహాయ సహకారాలు ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో సి రవిశంకర్, ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల రాష్ట్ర సొసైటీ అధ్యక్షుడు అఫ్జల్, ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల రాష్ట్ర సొసైటీ గౌరవాధ్యక్షులు చలపతిరావు రావు, అల్తాఫ్, సావిత్రి, సంజీవ్ కుమార్, రమణ,దివ్యాంగులు పాల్గొన్నారు.

## అన్నీ వారి బంధువులకే..

### - టీడీపీ కడప సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



గత తెదేపా ప్రభుత్వంలో బీసీ అయిన పుత్తా సుధాకర్ యాదవ్‌కు టీటీడీ ఛైర్మన్ పదవి కట్టబెట్టిన ఘనత తెదేపా ప్రభుత్వందే అని అదే విధంగా గతంలో అసెంబ్లీ స్పీకర్‌గా ప్రతిభా భారతిని ఫైనాన్షియల్ మినిస్టర్‌గా ఎనమల రామకృష్ణ ను క్రీడారంగంలో ముస్లిం మహిళ అయిన సానియా మీర్జాను అలాగే ఎన్‌డీఏ ప్రభు త్వంలో రాష్ట్రపతిగా అబ్దుల్ కలాంను ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను ప్రోత్సహించిన ఘనత తెదేపా ప్రభు త్వందే అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రెండు సార్లు టీటీడీ ఛైర్మన్ పదువులు మార్చారు. వారిద్దరూ కూడా సీఎం బంధువులే కాంట్రాక్టర్లు కూడా వారి బంధు వులే. ఈ ప్రభుత్వంలో ఎక్కడ సామాజిక న్యాయం ఉందని తెలి పారు. అన్ని కులాల వారికి జనాభా ప్రాతిపదికన న్యాయం చేయగల ప్రభు త్వం టీడీపీదే అని ప్రజలు కూడా గమనించాలని కడప నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య అన్నారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జిలు బండి జయశేఖర్, ఆదిల్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు, నాదెళ్ల దస్తగిరి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మేకల దేవ, ఐటీడీపీ రియాజ్ పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ రోడ్డులో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి: డీవైఎఫ్ఐ

**జమ్మలమడుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డు దారి లో ప్రభుత్వ అధికారులు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డీఐఎఫ్ఐ యువజన సంఘం కోరుతున్నామని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జమ్మలమడుగులో నాగులకట్ట నుంచి రైల్వేస్టేషన్ వెళ్లే దారిలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయాలలో వృద్ధులు, మహిళలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జమ్మలమడుగు నుంచి విజయవాడకు, తిరుపతికి, కడపకు రాత్రి, తెల్లవారుజామున రైళ్లు నడుస్తున్నాయని తెలిపారు. రైళ్లలో ప్రయాణించిన ప్రజలు రాత్రి సమయాల్లో వీధి దీపాలు లేక తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. దారిలో గుంతలు కనపడక ప్రమాదాలకు గురైన సంఘట నలు అధికంగా ఉన్నాయి. ఈ మార్గంలో దొంగలకు కూడా అనుకూలంగా మార డంతో వారు చెలరేగిపోతున్నారు. కావునా తక్షణమే రైల్వేస్టేషన్ రోడ్డులో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## నేడే అంకాళమ్మ, గంగమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ట

**కలికిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



మండలంలోని మర్రేవాండ్లపల్లె గ్రామంలో ఈనెల 9న గ్రామ దేవతలుగా వెలసిన శ్రీ అంకాళమ్మ, శ్రీ గంగమ్మ దేవతల విగ్రహ ఉత్సవ ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరుగునని ఆలయ ధర్మకర్త రవికుమార్(రఘు) తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల లోపు విగ్రహ ప్రతిష్ట కార్య క్రమాలు జరుగుతాయన్నారు. బుధవారం ఉదయం 5 గంటల నుంచి 7 గంటల లోపు విగ్రహాలకు అభిషేకం, హోమం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. రాత్రి 9 గంటల నుంచి అమ్మవారి విగ్రహాలను గ్రామంలో ఊరేగించడం జరుగు తుందని ధర్మకర్త రఘు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

**కలికిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



మండలంలోని మర్రి కుంటపల్లె గ్రామ పంచాయతీ సచివాలయా న్ని మంగళ వారం ఎంపీ డీవో గంగయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివా లయ సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది కచ్చితంగా సమయ పాలన పాటించాలని అదే విధంగా ప్రభుత్వం ఇచ్చిన డ్రెస్ కోడ్ పాటించాలన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు సచివాలయంలో గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో కచ్చితంగా సిబ్బంది పాల్గొ నాలన్నారు. ఒక వేళ బయట విధులకు వెళ్లాలంటే స్థానిక పంచాయతీ కార్య దర్శికి తెలిపి ఆ తరువాతనే వెళ్లాలన్నారు. ప్రజల నుంచి సమస్యలపై గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో అర్జీలు స్వీకరించి సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో సచివా లయ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 11న మండల సర్వసభ్య సమావేశం

**కురబలకోట, ఆగస్టు 8 ప్రభాతవార్త :**

మండల సర్వసభ్య సమావేశం ఈనెల 11న ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన నిర్వహిస్తారు. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని ఎంపిడిఓ దిలీప్‌కుమార్ కోరారు. అధికారులు అజెండాలతో హాజరు కావాలని ఆయన కోరారు.

## ఆడికృత్తిక సందర్భంగా సుబ్రమణ్య స్వామికి ప్రత్యేక పూజలు



రాయచోటి టౌన్, ఆగస్టు 08ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీభద్రకాళీ సమేత వీరభద్రాలయంలో బుధవారం ఆడికృత్రిక సందర్భంగా ఉదయం 5.30 గంటల నుంచి శ్రీ సుబ్రమణ్య స్వామికి ప్రతే ్యక అభిషేకం, పూజలు నిర్వహించబడునని ఆలయ కమిటీ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డి, పాలక మండలి సభ్యులు తెలిపారు.

## మానవతా విలువలపై వ్యాసరచన పోటీలు



కాశినాయన, ఆగస్టు 08ప్రభాతవార్త:

మండల కేం ద్రమైన నరసాపురంలోని ఎపి మోడల్ స్కూల్‌లో మంగళవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో మానవతా విలువలపై వ్యాసరచన పో టీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధ ర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే నైతిక విలువలు కలిగి ఉండాల న్నారు. ఈ వ్యాసరచన పోటీల వల్ల ఉత్తమ భావిభారత పౌరులను తయారు చేయడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ పోటీల వల్ల విద్యార్థు లు మత వ్యక్తిత్వాన్ని పెంపొ ందించుకోవచ్చని తెలిపారు. 300 మంది విద్యార్థు లు వ్యాసరచన పోటీలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సౌజన్య, సంస్థ

## నేటి నుండి మండలంలో నామట్టి నాదేశం నేల తల్లికి వందనం కార్యక్రమం

చిన్నమండెం, ఆగస్టు 08ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాలలో నేటి నుండి భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో నామట్టి నాదేశం నేల తల్లికి వందనం, వీరులకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడివో రహీం సాబ్ తెలిపారు. గ్రామాల వారిగా కార్యక్రమాలు ఇలా ఉన్నాయి. ఈనెల 9వ తేదీ కేశాపురం, పొలిమేరపల్లె, బోనుమల, 10న కలిబండ, పడమాటి కోన, చిన్నమండెం, 11న కొత్తపల్లి, మల్లూరు, దేవగుడిపల్లి, వండాడి, 14న టి. చాకిబండ, దిగువగొట్టివీడులో పలు కార్యక్రమాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

## బూత్‌లెవెల్ కమిటీలకు అవగాహన కల్పించండి

పులివెందుల, ఆగస్టు 8, ప్రభాతవార్త :

బూత్‌లెవెల్ కమిటిలకు ఎన్నికల విషయాలకు సంబంధించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లును జనసేన పార్టీ నాయకులు కోరారు. పులివెందుల నియోజకవర్గ అభ్యర్థి శ్రీనివాసులు పలు అంశాలపై ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లారు. ఇంటి ఓటర్ల జాబితాకు సంబంధించి కొన్ని అభ్యంతరాలను వ్యక్తం చేశారు.

## ఎలక్ట్రీషియన్ల సమస్యలపై కలిసి పోరాడుదాం



వేంపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త :

రాష్ట్రంలో ఎలక్ట్రీషియన్ల సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కలిసికట్టుగా పోరాడుదామని ఏపీ ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వి.సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం వేంపల్లె మెయిన్‌బజార్‌లో వేంపల్లె ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రీషియన్ల కార్మికులకు ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ఓబీసీ కార్డు అందకపోవడంతో చాలా మంది నిరాశ్రయులవుతున్నారని తెలిపారు. అందరు కలిసికట్టుగా ముందుకు వచ్చి రాష్ట్రంలోని ఎలక్ట్రీషియన్లు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.పాల్‌రాజు, దస్తగిరి, ప్రధాన కార్యదర్శి శ్రీహరిరావు, జిల్లాస్థాయి నేతలు పవర్‌అల్తాఫ్, ప్రధాన కార్యదర్శి సుబాన్, వేంపల్లె ప్రెసిడెంట్ మునికుమార్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌గౌస్, కోశాధికారి బాబాఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## పొలిటికల్ పార్టీల సమావేశం



పుల్లంపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త

పుల్లంపేట తహశిల్దా రు కార్యాలయంలో మంగ ళవారం సాయంత్రం పొలిటికల్ పార్టీల నాయకుల తో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఓటర్ల జాబితాలో పేర్లు ఎలా నమోదు చేసుకోవాలి, ఫారం-6, 7, 8 గురించి వివరించారు. లీడర్లకు అందరికి ఓటర్ల జాబితా సవరణలకు సంబంధించిన పత్రాల సెట్‌ను ఆయా పార్టీల నాయకులకు అందజేయడం జరిగింది. ఓటర్ల జాబితా సక్రమంగా తయారు అయే ్యందుకు సహకరించాలని, ఓటర్ల జాబితాను పరిశీలించి ఏవైనా పొరపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. బావికాడపల్లెకు చెందిన పుల్లంపేట మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఆరె సుధాకర్ బావికాడపల్లెలో పోలింగ్ బూత్‌లో కొంతమంది ఓటర్ల ఫొటోలు లేవని తెలియజేశారు. ఆ విషయాన్ని పరిశీలించి పూర్తిస్థాయిలో తనకు తెలియజేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో తెలుగుదేశం వైఎస్ఆర్‌పికి చెందిన నాయకులు పాల్గొనగా, జనసేనపార్టీ నాయకులను పిలిచినా హాజరు కాలేదని తహశిల్దారు కుమార్ తెలియజేశారు.

## తల్లిపాల వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 8, ప్రభాతవార్త



తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఇన్నర్వీల్ క్లబ్ ఆధ్వర్యంలో అమ్మ నర్సింగ్ హోమ్ నందు డాక్టర్ కాత్యచే తల్లిపాల విశిష్టత మీద పాంప్లెట్ విడుదల చేశారు. అలాగే డాక్టర్ కాత్య మాట్లాడుతూ ముర్రు పాలు పట్టించడం వలన పిల్లలకి ఇమ్యూ నిటీ పవర్ పెరుగుతుందని మెదడువాపు వ్యాధిని అరికట్టవచ్చని చెప్పినారు. అక్క డున్న గర్భిణీ స్త్రీలు అందరికీ తల్లిపాల విశిష్టత మీద పాంప్లెట్లను పంపిణీ చేశారు. గవర్నమెంట్ హాస్పిటల్ నందు కూడా డాక్టర్ చేత తల్లిపాల విశిష్టత పాంప్లెట్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ విల్ ప్రెసిడెంట్ సరస్వతి రెడ్డి, సెక్రెటరీ ఉషారాణి,ట్రెజరర్ అనురాధ పాల్గొన్నారు.

## మోడల్‌టౌన్ నిర్మాణాలను పరిశీలించిన కలెక్టరు

పులివెందుల రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త :



మోడల్‌టౌన్‌లో భాగంగా పులివెందులలో మంగళవారం జిల్లా కలెక్టరు విజయరామరాజు, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డిలు పలు నిర్మాణాలను పరిశీలించారు. మార్కెట్‌యార్డు ఆవరణలోని రైతు బజారును చూశారు. అనంతరం ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో అన్నిశాఖల ఉన్నతాధికారులతో కలెక్టరు సమావేశం అయ్యారు. ఇందులో భాగంగా పురోగతిలో ఉన్న ఉలిమెళ్ల లేక్, శిల్పారామం, గరండాల ఫేజ్2 అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా రోడ్డు విస్తరణ పనుల పురోగతిపై కలెక్టరు సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్డీవో వెంకటేశులు, కమిషనరు నరసింహారెడ్డి, ఈఈలు, డీఈలు, ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా అండర్-16 జట్టుకు సబ్‌సెంటర్ క్రీడాకారుడు ఎంపిక

నందలూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త



సిఎవైడి నందలూరు క్రికెట్ సబ్‌సెంటర్ నుంచి వెంకటగిరిలో జరికే అండర్-16 కడపజిల్లా జట్టుకు నందలూరు సబ్‌సెంటర్ నుండి రోహిత్ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఈ అబ్బాయి రోజు పుల్లంపేట నుండి వచ్చి ఇక్కడ ఉదయం చాలా కష్టపడి ప్రాక్టీస్ చేసేవాడు. ఈ అబ్బాయి పుల ంపేటలోని ఎస్‌బివిడిసభ జూనియర్ కాలేజిలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ కాలేజిలోనే నందలూరు సబ్‌సెంటర్ హెడ్‌కోచ్ గయాజ్ కూడా చదివి రంజీ ట్రోఫీ క్రీడాకారుడు అయ్యారు. ఈ సబ్‌సెంటర్ నుండి రోహిత్ ఎంపికైనందుకు హెడ్‌కోచ్ గయాజ్ అసిస్టెంట్ కోచ్ ఫిరోజ్‌ఖాన్‌లోడి ట్రైనర్ శివకోటి, క్యురేటర్ హరిక్రిష్ణ హర్షం

## రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

### రైతులకు అవగాహన కల్పించాలి

### జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్రనాయక్

రాయచోటి, ఆగస్టు 8 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో రైతులు వర్షాభావం దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్ తెలిపారు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంగళవారం వ్యవసాయ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 23 మండలాల్లో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదయిందని దీనివలన ప్రధాన పంటలు విస్తీర్ణం బాగా తగ్గిపోయిందని ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే విధంగా రైతులకు సలహాలు సూచనలు అందించాలని వ్యవసాయ అధికారులు ఆదేశించారు జిల్లాలో 11495 క్వింటాళ్లు ఉలవ విత్తనాలను 80% సబ్సిడీతో సరఫరా చేయడానికి ప్రణాళిక తయారు చేయడం జరిగిందని ఆయన తెలిపారు వ్యవసాయ అధికారులు రైతు భరోసా కేంద్రాల్లో ఇప్పటివరకు పంట వేయని రైతులను సర్వే చేసి ఆ జాబితాను 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ప్రదర్శించి ఫిర్యాదులు స్వీకరించి 14వ తేదీ నుంచి జాబితాను యాప్ లో నమోదు చేసి విత్తనాలు పంపిణీ చేయాలని ఆదేశించారు అలాగే రైతు భరోసా కేంద్రాల్లో కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్న విషయం రైతులందరికీ తెలియజేయాలని ఇంకా ఎరువుల అవసరమైతే ఆర్డర్ చేయాలని తెలిపారు ఈ క్రాప్ బుకింగ్ తొందరలోనే ప్రారంభమవుతుంది కావున పంట వేసిన ప్రతి రైతు యొక్క వివరాలని ఈ క్రాప్ లో నమోదు చేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు ఈ క్రాప్ వలన ప్రయోజనాలపై గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు ప్రతి ఒక్కరు కూడా వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పథకాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించి రైతులందరూ లబ్ధి పొందే విధంగా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు అలాగే జిల్లాలో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలు ఇవ్వడానికి ఈనెల 10వ తేదీ వరకు గడువు పొడిగించడం జరిగిందన్నారు వ్యవసాయ అధికారులు రెవెన్యూ శాఖ వారి సహకారంతో మిగిలిన కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులు ఇప్పించి రైతు భరోసా అందేలా చూడాలని ఆయన తెలిపారు పీఎం కిసాన్ పథకం కింద ఇంకా ఈ కేవైసీ చేయించుకొని రైతులందరికీ ఈ కేవైసీ చేయించి రైతులందరూ లబ్ధి పొందేలా చూడాలని వ్యవసాయ అధికారులను ఆయన ఆదేశించారు సమావేశంలో జిల్లాలోని వ్యవసాయ అధికారులు విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయానికి రూ.లక్ష విరాళం



వీరబల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలంలోని సంగమండపల్లి పంచాయతీ నీలావాండ్ల పల్లెలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి వీరబల్లి మండల అధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి లక్ష రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కల్పతల్లి చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి సౌజన్యంతో తాను ఆలయానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంగం వాండ్లపల్లి సర్పంచ్ నరసింహులు, పెద్దవీడు సర్పంచి నాగిరెడ్డి, పెద్దవీడు సింగల్ విండో ప్రెసిడెంట్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు, మోడెమ్ ఆదినారాయణ, రామచంద్ర, జోకా వెంకటేష్, జోకా నాగార్జున, టేకూరి శివ, జోకా సురేంద్ర, గాలి నాగయ్య, మోడెమ్ రాజేంద్రప్రసాద్,భోజనపు తులసి, రామచంద్ర, జోకా లక్ష్మన్న, వెంకటరమణ, నరసింహులు, బాబు, పెంచలయ్య, నరసింహులు పాల్గొన్నారు.

## యువత ఆదర్శవంతంగా ముందుకు రావాలి



రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని యువత తెలుగుదేశంపార్టీ అభివృద్ధి కోసం ముందుకు రావాలని రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్‌లు అన్నారు. మంగళవారం రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్ 37వ జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గానికి చెందిన తెలుగు యువత అభిమానులు బొక్కసం సునీల్‌ను, పంతగాని నరసింహప్రసాద్‌ను పూలమాలలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా పంతగాని మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి నారా లోకేష్ అడుగు జాడల్లో రైల్వేకోడూరు యువత పనిచేస్తున్నదని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించుకునేందుకు నిత్యం కృషి చేస్తామని బొక్కసం సునీల్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమతం ప్రసాద్, బండారు నరసయ్య, దొంతు శ్రీను, కటారు శివప్రసాద్, అమర్, మావిళ్ల సుబ్బరాయుడు, దాడిశెట్టి విజయ్, సూర్యప్రకాష్‌నాయుడు, కూని చంద్రయ్య, కస్తూరి దినేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పంతగానిని, బొక్కసం సునీల్‌లను పూలమాలలతో ముంచెత్తారు.

## చంద్రబాబునాయుడు హయాంలోనే మహిళలు అభివృద్ధి



లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త:

తెదేపా హయాంలోనే మహిళలు ఎంతో అభివృద్ధి చెందారని దప్పేపల్లి సర్పంచ్ కేశవయ్య పేర్కొన్నారు. మంగళవారం దప్పేపల్లి గ్రామంలో మహిళా శక్తి రథయాత్ర కార్యక్రమం నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోని వైసీపీ అరాచక అక్రమాలపై ప్రజలకు వివరిస్తూ 2024లో తెదేపాకు ఓటు వేసి చంద్రబాబును అధికారంలోకి తేవాలని వారు ప్రజలకు తెలిపారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు మహిళలను అన్ని రకాలా అభివృద్ధి చేశారని మళ్లీ తిరిగి తెదేపాను అధికారంలోకి తీసుకురావాలని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధక స్వాతి, వసంత, రవిశంకర్‌రెడ్డి, శ్రీరాములు, శ్యామలమ్మ, లక్ష్మీదేవి, వరలక్ష్మి, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులు పక్కదారి పట్టించిన జగన్!



రాయచోటి, ఆగస్టు 8 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వము నుంచి నేరుగా పంచాయతీలకు వచ్చే నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పక్కదారి పట్టించడంతో గ్రామ పంచాయితీల్లో అభివృద్ధి కుంటుపడుతుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి పార్లమెంట్ ఇన్చార్జి లోకేష్ రాయచోటి అసెంబ్లీ ఇంచార్జ్ శివగంగ రెడ్డి మట్లి సర్పంచ్ నాగార్జున ఆచారి, అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు రేపన శివ ప్రసాద్,లు అరోపించారు కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలని సంకల్పంతో 6879.41 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడం దురదృష్టకరమన్నారు ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పనులన్నీ కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్నాయని ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తనవిగా చెప్పుకుంటూ పబ్బం గడుపుతుంది అన్నారు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ బియ్యం అందజేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం బియ్యం ఇవ్వకుండా ఎత్తివేసింది అన్నారు ప్రస్తుతం పంపిణీ జరుగుతున్న బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు ఈనెల 10వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు అలాగే ఈనెల 17వ తేదీ రాష్ట్ర రాజధాని అమరావతిలో పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు కూడా తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని సర్పంచులు ప్రజలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మల్లయ్యకొండలో మహిళలకు రెడీమేడ్ మరుగుదొడ్డి

తంబళ్లపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సారథ్యంలో మల్లయ్య కొండ చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి వైపు దూసుకుపోతోంది. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి స్ఫూర్తితో దేవాదాయశాఖ ఈవో రమణ తన వంతు సహకారంగా భక్తుల సౌకర్యాలపై స్పందించారు. మహిళలు మరుగుదొడ్డి సౌక ర్యంలేక వారు పడుతున్న ఇబ్బందులను గమనించి యుద్ధ ప్రాతిపదికన రెడీమేడ్ మరుగుదొడ్డిని ఏర్పాటు చేయించి శభాష్ అనిపించుకున్నారు. మల్లయ్య కొండలో మరుగుదొడ్డి ఏర్పాటు చేయడంపై మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్. మల్‌రెడ్డి, దేవాదాయశాఖ రికార్డు అసిస్టెంట్ కొండ కిట్ట, ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వాములు, గౌరమ్మ గుడి పూజారీ శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పంపు ఆపరేటర్ ఈశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. మల్లయ్యకొండ మహాశివునికి హితోధికంగా సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఆ మహాశివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు.

## మానవాళికి నాగరికతను నేర్పిన ఘనత చేనేతలది



కడప వైద్యవిభాగం, ఆగస్టు 8, ప్రభాతవార్త:

జాతీయ చేనేత దినో త్సవం సందర్భంగా రాష్ట్ర టీడీపీ ఆదేశాను సారంగా సోమ వారం కడప జిల్లా ఒంటిమిట్ట, సిద్దవటం మం డలంలోని కొత్త మాధవరం పరిధిలో టీడీపీ పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండ రామ్ ఆధ్వర్యంలో వృద్ధ నేతన్నలను శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కోదండరామ్ రాజంపేట కడప పార్లమెంటు కన్వీనర్లు ఆలూరు వెంకట సుబ్బయ్య, పాలలా సుబ్బరాయుడులు మాట్లాడుతూ ఏపీలో గత తెదేపా పాలనలో నేతన్నలకిచ్చే త్రిఫ్టును 8 నుంచి 16 శాతానికి పెంచాం. నూలుపై సబ్సిడీని 10 నుంచి 40 శాతానికి పెంచిన ఘనత నారా చంద్రబాబునాయుడిదే అన్నారు. చేనేతలకు పావలా వడ్డీ, రుణాలలో రాయితీలు అనేక పథకాలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పద్మశాలీ సాధికార సమితి కడప పార్లమెంటు సభ్యుడు నందం శివ, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నామాల వెంకట సుబ్బయ్య, టీడీపీ నాయకులు మామిళ్ల శ్రీహరి, ఆలూరు ప్రసాద్, పెద్దఎత్తున నేతన్నలు పాల్గొన్నారు.

## రాజంపేట బార్ అసోసియేషన్ ఎన్నికల ఫలితం సీల్డ్ కవర్‌లో సమర్పించాలి

### హైకోర్టు ఆదేశం

రాజంపేట అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

రాజంపేట బార్ అసోసియేషన్ ఎన్నికల ఫలితంపై హైకోర్టు సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది. రాజంపేట బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, బతికున్న న్యాయవాదులను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై కొందరు న్యాయవాదులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. దీంతో అప్పట్లో ఎన్నికల ఫలితం వెలువరించకుండా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా మంగళవారం ఈ వ్యవహారంపై హైకోర్టులో కేసు విచారణ జరిగింది. దీనికి సంబంధించి ఈనెల 19న కడప జిల్లా కోర్టులో అన్ని ఓట్లు కౌంటింగ్ చేసి రాష్ట్ర హైకోర్టుకు ఈనెల 24 లోపుల సీల్డ్ కవర్‌లో భద్రపరిచి ఎన్నికల ఫలితాన్ని హైకోర్టుకు సమర్పించాలని బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారిని ఆదేశించింది. దీంతో రాజంపేట బార్ అసోసియేషన్ ఎన్నికల ఫలితం తేలనుంది. ఈ వ్యవహారంపై రాజంపేట న్యాయవాద వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

## మౌళిక వసతులు కల్పించేందుకు నివేదికలు సిద్ధం చేయండి

### ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించిన కలెక్టర్ గిరీషా

రాజంపేట అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త:



రాజంపేట కేంద్రియ విద్యాలయంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు వెంటనే నివేదికలు రూపొందించి పంపాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. మంగళవారం కేంద్రియ విద్యాలయాన్ని సందర్శించారు. అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టాయిలెట్‌లు, నీరు, ఇతర సదుపాయాలు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి వెంటనే నివేదికలు రూపొందించాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. అంతేగాకుండా కేంద్రియ విద్యాలయంలో పెయింట్ కూడా వేయించాలని సూచించారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం బాగుందని అభినందించారు. మరింత నాణ్యతగా విద్యార్థులకు విద్యాబోధన చేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్‌ఖాన్, ఆర్‌డిఒ రామక్రిష్ణారెడ్డి, తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్




రాయచోటి, ఆగస్టు 8 ప్రభాతవార్త

సమాజంలో మహిళల ఆర్థికంగా ఎదగాలని అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్ అన్నారు రాయచోటి పట్టణం పాలిటెక్నికల్ కళాశాలలో మంగళవారం సెన్సటైజేషన్ ప్రోగ్రాం ఆన్ కర్బింగ్ చైల్డ్ మ్యారేజ్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఫర్ లవ్లీ హుడ్ అనే సోషల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి కుటుంబ వ్యవస్థ బలం కావాలంటే ఆ కుటుంబంలో ఉన్నటువంటి మహిళలందరూ సొంతంగా తమ కాళ్ళ మీద ఆర్థికంగా స్థిరం కావాలని ఆయన కోరారు అలాగే బాల్య వివాహాలు అనేవి జరగకూడదని అలా జరిగితే మహిళల ఆర్థికంగా చాలా నష్టపోతారని వాళ్ళ కుటుంబ వ్యవస్థ కూడా దెబ్బతింటుందని అందుకే బాల్యవాహాలు ఎక్కడ జరగకుండా చూడాలని అధికారులను కోరారు సమావేశంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సుభాష్ మాట్లాడుతూ బాల్యవాహాలు జరగకుండా జిల్లా యంత్రాంగం శాయశక్తుల ప్రయత్నిస్తుందని గతంలో కంటే ప్రస్తుతం బాల్యవాహాలు తగ్గిపోయాయన్నారు. సమావేశంలో గుడ్ నైబర్స్ ఇండియా ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ బాల్యవాహాలు జిల్లాలో ఎక్కడ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఇటీవల సంబేపల్లి మండలంలో ఒక బాలివాహాన్ని ఆపామని ఆపడానికి ఎంతో కష్టపడ్డామని దానికి వ్యతిరేకత ఎంతగానో వచ్చిందని తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ శివశంకర్, అధ్యాపకులు సుధానిధి మైథిలి, విద్యాసాగర్ సిబ్బంది పాల్గొన్నారు.

## తపాలా కార్యాలయాల్లో జాతీయ జెండాల విక్రయాలు

### పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అమర్‌నాథ్

రాయచోటి ఆగస్టు 8, ప్రభాతవార్త



తపాలా కార్యాలయాల్లో జాతీయ జెండాలను విక్రయించనున్నట్లు తపాలశాఖ ఇన్స్పెక్టర్ రాజంపేట రాయచోటి సబ్ డివిజన్ల ఇన్స్పెక్టర్ అమర్ నాథ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా తపాలా కార్యాలయాల్లో జాతీయ జెండాలను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. మువ్వెన్నెల జెండాలు కావాల్సిన వారు తమ సమీపంలోని పోస్టాఫీసుల్లో 25 రూపాయలు చెల్లించి పొందవచ్చన్నారు. అలాగే www.epostoffice.gov.in వెబ్ సైట్ ద్వారా ఆర్డర్ పెడితే తమ సిబ్బంది ఆర్డర్ చేసిన వారి అడ్రస్ కు వచ్చి అందచేయగలరని అయన తెలిపారు. వివిధ కార్యాలయాల అధికారులు, ప్రైవేట్ సంస్థల యాజమాన్యాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమర్‌నాథ్ కోరారు. ప్రజల ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తపాల శాఖ పలు రకాల నూతన పథకాలను కూడా తీసుకొస్తుందని ముఖ్యంగా ఎస్‌బి, ఆర్‌డి, ఆర్‌పిఎల్‌ఐ, పిఎల్‌ఐ, సుకన్య సమృద్ధి యోజన, మహిళా సమ్మాన్ పథకాలను ముఖ్యంగా ప్రమాద భీమా పాలసీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అమర్ నాథ్ కోరారు. కార్యక్రమంలో మెయిల్ వర్సెస్ రాజశేఖర్ రెడ్డి కృష్ణా నాయక్ పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరిలో దేశభక్తిని పెంపొందించేలా మేరా మట్టి మేరా దేశ్

### కలెక్టర్ వి.విజయ్‌రామరాజు

కడప, ఆగస్టు 8, ప్రభాతవార్త:

ఆజాదిక అమృత్ మహోత్సవ్ లో భాగంగా ఈ నెల 9 నుండి 15 వరకు మేరా మట్టి మేరా దేశ్ జిల్లాలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు మంగళవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తిని ప్రేరేపించి ఉత్తేజపరిచే లా "మేరా మట్టి మేరా దేశ్" (నాభూమి నాదేశం) "నేల తల్లికి నమస్కారం", "వీరులకు వందనం" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే సంబంధిత అధికారులను ఆదేశించారు జరిగింది. "నా భూమి - నా దేశం" "నేల తల్లికి నమస్కారం - వీరులకు వందనం" ఆజాదిక అమృత్ మహోత్సవ వేడుకలు నిర్వహించుటకు కొన్ని మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం జారీ చేయడం జరిగిందని, ప్రజల్లో దేశభక్తిని ప్రేరేపించేందుకు వారిని ఉత్తేజ పరిచేందుకు ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా " నా భూమి - నా దేశం" " నేల తల్లికి నమస్కారం - వీరులకు వందనం " కార్యక్రమంలో అన్ని గ్రామపంచాయతీలలో అన్ని మండల ప్రధాన కార్యాలయాల దగ్గర మరియు అన్ని పట్టణ ప్రాంతాల్లో జిల్లావ్యాప్తంగా ప్రారంభించాలని అన్నారు. దేశ సంక్షేమం కోసం ఉన్నత త్యాగాలు చేసిన త్యాగధనులను స్మరించుకోవాలని, సాహసులు/ వీరులు ఎందరికో జన్మనిచ్చిన పుణ్యభూమి మన మాతృభూమి అని పుట్టుకతో ఈ నేలపై బంధం పెంచుకున్న మనము దేశభక్తి స్ఫూర్తిని నిలుపుదామన్నారు. మాతృదేశ మట్టికి కృతజ్ఞత తెలిపేందుకు జిల్లా లోని ప్రతి గ్రామపంచాయతీ భాగస్వామ్యం అవ్వాలన్నారు. మన దేశం కోసం పోరాడిన త్యాగధనులు, వీరులను గుర్తు చేసుకుంటూ పంచాయతీలలో జ్ఞాపక పలకాలను (శిలాఫలకాలను) ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో, గ్రామంలో 5 %ఇ% 3 అడుగుల పలకాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అందుబాటులో ఉన్న అమృత్ సరోవర్లు / నీటి వనరులు (చెరువులు, కాలువలు, కొలనులు) వద్ద శిలాఫలకాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో అవి అందుబాటులో లేనట్లయితే పంచాయతీ కార్యాలయం, పాఠశాలల వద్ద ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ పనులను ఎంజీఎంఆర్ఈ జిఎస్ క్రింద స్థానికంగా లభించే సామాగ్రి వనరులతో చేసుకోవాలన్నారు. శిలాఫలకాలలో ఆజాదికా అమృత్ మహోత్సవ లోగో (ఎ కే ఏ ఎం) ప్రధానమంత్రి సూక్తి ,స్థానిక వీరుల పేర్లు, గామపంచాయతీ పేరు,తేదీ శిలాఫలకంలో పొందుపరచాలని అన్నారు. జీవితంలోని ప్రతిరోజు ప్రతిక్షణం శరీరంలోని ప్రతి అణువు మాతృభూమి కోసం జీవించడమే స్వాతంత్ర సమరయోధులకు మనం అర్పించే నిజ నివాళి అని ప్రధానమంత్రి అన్నారని తెలిపారు. మట్టి దీపాన్ని చేతిలో ఉంచుకోవాలని ఈ సంవత్సరం నాభూమి నాదేశం నేలకు నమస్కారం వీరులకు వందనంపై దృష్టి సారించి ప్రతిజ్ఞ చేయాలని సాధ్యమైతే శిలాఫలకాలు చుట్టూ దీపాలను పెట్టాలని అన్నారు.అలాగే పంచ్ ప్రాన్ ప్రతిజ్ఞ నిర్వహించాలని అన్నారు.